జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 51 విశాఖపట్నం నవంబర్ 04 బుధవారం 2020 8 పేజీలు వెల : 5.00


## విమానాశ్రయాలపై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి (ప్రజాపాలన) : ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలోని విమానాశ్రయాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో ఏర్పాటు చేస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు, పలు విమానాశ్రయాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమావేశంలో అధికారులు సీఎం వైయస్.జగన్‌కు వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ సంస్థ (బీఐఏసీఎల్) కార్యకలాపాలను ప్రస్తావిస్తూ ఆ విమానాశ్రయం కోసం ఇంకా 98 ఎకరాల మేర భూమి సేకరించాల్సి ఉందని చెప్పారు. అదే విధంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు, నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల కోసం కూడా అవసరమైనంత భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద వాటర్‌డ్రోమ్ ప్రాజెక్టుపై ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆసక్తి చూపుతోందని చెప్పారు. ఈ సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణకు సంబంధించి అవసరమైన భూసేకరణ పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా కడప విమానాశ్రయ విస్తరణ కోసం



అవసరమైన భూమి సేకరించాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, సీఎస్ నీలం సాహ్ని, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాల వలవన్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఐటీ పాలసీపై ముఖ్యమంత్రి సమీక్ష



అమరావతి (ప్రజాపాలన) : క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఐటీ పాలసీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విశాఖలో ఐటీ హైఎండ్ స్కిల్డ్ యూనివర్సిటీ ఏర్పాటు కావాలి.



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు, రొబొటిక్స్ వంటి అత్యాధునిక అంశాలలో అక్కడ శిక్షణ ఇవ్వాలి. విద్యార్థులు అక్కడే శిక్షణ పొందాలి, ఆ విధంగా వారికి ఉపాధి కూడా లభిస్తుంది. అలాగే స్వదేశీ, విదేశీ ఐటీ దిగ్గజ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చు కోవాలి. ఆయా కంపె నీలు ఇక్కడి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, వారిలో నైపుణ్యం పెంచాలి. తద్వారా ఐటీ కంపెనీలకు తగిన మానవ వనరులు సిద్ధం కావాలి. ఏటా కనీసం 2 వేల మందికి విశాఖ సంస్థలో శిక్షణ ఇవ్వాలి. అక్కడ శిక్షణ పొందడం ప్రతిష్టాత్మకంగా భావించాలి, ఆ సర్టిఫికెట్లకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలి. ఐటీలో డిమాండ్‌కు అనుగుణంగా డిగ్రీ లేదా డిప్లొమా కోర్సులు కూడా ప్రారంభించండి. వీలైనంత త్వరగా విశాఖలో ఐటీ హైఎండ్ స్కిల్డ్ యూనివర్సిటీ పనులు ప్రారంభం కావాలన్నారు ముఖ్యమంత్రి. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, సీఎస్ నీలం సాహ్ని, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాల వలవెన్, పరిశ్రమలు వాణిజ్య శాఖ డైరెక్టర్ జె.సుబ్రమణ్యంతో పాటు, ఐటీ, పరిశ్రమల శాఖలకు చెందిన పలువురు సీనియర్ అధికారులు హాజరయ్యారు.

## మహిళలకు మరింత ఆర్థిక అండ

- వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల లబ్ధిదారుల కోసం 3.43 లక్షల గేదెలు
- 2.20 లక్షల ఆవులు కొనుగోలు చేయాలని నిర్ణయం
- 2.97 లక్షల మేకలు, గొర్రెల పంపిణీకి సర్కారు కార్యాచరణ
- రూ.514.40 కోట్లతో 7,529 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ల నిర్మాణం
- పాలకు మంచి ధర దక్కేలా ప్రభుత్వ ఆధ్వర్వంలోనే సేకరణ కేంద్రాలు




అమరావతి (ప్రజాపాలన) : వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల్లో లబ్ధిదారులైన మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే చేయూత, ఆసరా మహిళలకు ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వం ఆ మహిళల చేత పాడి పశువుల పెంపక కేంద్రాలను (డెయిరీలు) ఏర్పాటు చేయించి పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడంతో పాటు వారికి పాల వ్యాపారం ద్వారా మంచి ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టింది. ఇందుకోసం 3.43 లక్షల గేదెలను, 2.20 లక్షల ఆవులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. తొలి ఏడాది 40 వేల ఆవులను, 55 వేల గేదెలను కొనుగోలు చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. రెండో ఏడాది మరో 1.80 లక్షల ఆవులను, 2.88 లక్షల గేదెలను కొనుగోలు చేస్తారు. అంతేకాకుండా 2.97 లక్షల మేకలు, గొర్రెలను కూడా సంబంధిత మహిళలకు పంపిణీ చేసేందుకు ప్రణాళిక రచించారు. మహిళలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయానికి తోడు బ్యాంకుల ద్వారా మరిన్ని నిధులను మంజూరు చేయించి వారి జీవనోపాధిని మెరుగుపరిచే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ఇప్పటికే అమూల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది.

### మేలు జాతి పశువుల ఎంపికకు ఆదేశం

లబ్ధిదారులు ఆవు, గేదె ఏది తీసుకున్నా మేలు జాతి రకాలు ఉండేలా చూడాలని, ఇందుకోసం నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం రాకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఇందుకు అనుగుణంగానే అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. మరోవైపు మహిళా పాడి రైతుల నుంచి ప్రభుత్వ డెయిరీ కార్పొరేషన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోనే పాల సేకరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ.514.40 కోట్ల వ్యయంతో 7,529 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా ఈ యూనిట్ల నిర్మాణాన్ని చేపట్టి వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేసేలా ఆదేశాలు వెలువడ్డాయి.

### 75 లక్షల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా..

రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు 412.1 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నట్టు అంచనా. 9,889 గ్రామాల్లో పాల ఉత్పత్తి బాగా అవుతుండగా.. వాటిలో 7,529 గ్రామాల్లో పాల ఉత్పత్తి మరింత అధికంగా ఉంది. ఈ గ్రామాల్లో పాల సేకరణకు వీలుగా రైతు భరోసా కేంద్రాల వద్ద అదనంగా గదులు నిర్మిస్తారు. తద్వారా రోజూ 75 లక్షల లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం 7,529 గ్రామాల్లో వెయ్యి నుంచి 5 వేల లీటర్ల సామర్థ్యంతో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటవుతున్నాయి.

## అమరావతి పంట బీమాకు దివంగత నేత పేరు

అమరావతి (ప్రజాపాలన) : అమరావతి పంటల భీమాకు వైఎస్సార్ ఉచిత పంట బీమా పథకంగా పేరు మారుస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రైతుల కోసం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి చేసిన సేవలకు గాను పంటల భీమాకు ఆయన పేరు పెడుతున్నట్లు వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... 2019-20 సంవత్సరంలో రబీ సీజన్ 2020 ఖరీఫ్ పంటకు కూడా అమలయ్యేలా ఈ పంట బీమా వర్తించేలా ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. అంతేగాక ఏపీ జనరల్ ఇన్సూరెన్ కార్పోరేషన్



లిమిటెడ్ ద్వారా కూడా రాష్ట్రంలో ఉచిత పంట బీమా కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అంతేగాక రాష్ట్రవ్యాప్తంగా 27 చోట్ల సమీకృత అక్వా ల్యాబబ్‌ల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఆర్ఐడీఎఫ్ నిధులు 12. 47 కోట్ల రూపాయలతో ఈ ల్యాబ్లను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల మందిని గుర్తించాం: డీజీపీ




ఆపరేషన్ ముస్కాన్: డీజీపీ గౌతమ్ సవాంగ్ వ్యాఖ్యలు

తాడేపల్లి (ప్రజాపాలన) : ఏపీ ఆపరేషన్ ముస్కాన్‌లో గుర్తించిన ఏడేళ్ల బిందును డీజీపీ గౌతమ్ సవాంగ్ అక్కున చేర్చుకున్నారు. నూతన వస్త్రాలు, టెడ్డీబేర్ ఇచ్చి చిన్నారి ముఖంలో సంతోషం నింపారు. తన యోగ క్షేమాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని, తన కాళ్ల మీద తాను నిలబడే స్థాయి వచ్చేంత వరకు బిందును అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా గుర్తించిన పిల్లలతో డీజీపీ గౌతమ్ సవాంగ్ మంగళవారం కాసేపు ముచ్చటించారు. అదే విధంగా రెస్క్యూ చేసిన బాల బాలికలతో పాటు తాడేపల్లి గుడ్ షప్పర్డ్ కరుణామయి హెూమ్‌లోని పిల్లలకు స్టడీ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పదమూడు వేల మంది బాల బాలికలను గుర్తించినట్లు పేర్కొన్నారు. రెస్క్యూ చేసిన వీధి బాలలు, బాల కార్మికులను చైల్డ్ వెల్ఫేర్ హెూమ్ లకు తరలించినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను అప్పజెపుతామని అన్నారు. పేద పిల్లల చదువు కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు పెట్టిందన్న డీజీపీ గౌతమ్ సవాంగ్.. వాటిని సద్వినియోగం చేసుకుని పిల్లలను బడులకు పంపాలని విజ్ఞప్తి చేశారు.

### నేడు ఏలూరులో సీఎం జగన్ పర్యటన

అమరావతి (ప్రజాపాలన) : పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో (రేపు) బుధవారం సీఎం జగన్ పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం బయలుదేరనున్నారు. ఉదయం 10.35 గంటలకు ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియానికి చేరుకోనున్నారు. ఉదయం 10.43 గంటలకు వీవీ నగర్ బెయిలీ బ్రిడ్జ్ సెంటర్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జగన్ పాల్గొననున్నారు. అటు తర్వాత ఉదయం 10.57 గంటలకు శ్రీ సూర్య కన్వెన్షన్ హాల్‌లో షేక్ ముజుబుర్ రెహమాన్ కుమార్తె వివాహానికి సీఎం జగన్ హాజరుకానున్నారు. తిరిగి ఉదయం 11.57 గంటలకు తాడేపల్లి నివాసానికి సీఎం చేరుకోనున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS
SNEHA MACS

స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ స్నేహాక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భగా

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం॥ కే రెట్టింపు (Double)

డిపాజిట్ మీద 6 సం||లు కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256,7036355522,
9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

# పేటలో కొలిమి, చర్మకారుల కార్మికుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఐ





జగ్గయ్యపేట (ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణంలో కొలిమి పని చేసేవారు మరియు చర్మకారులు పనిచేసే చేతి వృతిదారులు సుమారు 500 కుటుంబాలు మరియు రాష్ట్రంలో లక్షల కుటుంబాలు దీనిపైన దళితులు ఆధారపడి రోజువారి కూలితో బ్రతుకుతున్నారని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాస రావు గారు తెలియజేశారు. కరోనా వైరస్ ప్రభలిన సందర్భంగా ఏప్రిల్ నెల మాసం నుండి నేటికీ సుమారు ఏడు నెలల కాలం పూర్తయి పనులు లేక నానా అవస్థలు పడుతున్నారని, దళిత ప్రభుత్వమని చెప్పుకుంటున్న ప్రభుత్వం దళితుల వైపు నేటికీ చేతి వృత్తిలో పనిచేస్తున్న దళిత కుటుంబాలకు చెందిన కొలిమి పని చేసుకునేవారిని మరియు చెప్పులు కొట్టుకుంటూ చర్మకార వృత్తి పై ఆధారపడి పని చేసుకునేవారిని కనీసం ఆర్థికంగా ఆదుకోకపోవటం బాధాకరమని ఆయన తెలియజేశారు. వీరు పనులు లేక వీరి కుటుంబాలు రోడ్డు పాలై వస్తులు ఉంటూ జీవనం కొనసాగించటానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకుంటు దనే ఆశతో ఎదురుచూస్తున్నారు తప్ప ప్రభుత్వం మాత్రం చేతి వృత్తులపై ఆధారపడి పని చేస్తున్న వారి ని ఆదుకోకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చేతి వృతిలో పని చేస్తున్న కొలిమి, చర్మకారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంబోజి శివాజీ, సిపిఐ పట్టణ నాయకులు షేక్ అబ్దుల్ కరీం, పోతుపాక వెంకటేశ్వర్లు, మెటికల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి (సిపిఎం)

ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు



చందర్లపాడు (ప్రజాపాలన) : సిపిఎం పార్టీ చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో చంద ర్లపాడు లోని స్థానిక గ్యాస్ కంపెనీ కార్మికులకు సిపి ఎం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండ ల నాయకులు వేల్పుల ఏసోబు మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తి ప్పి కొట్టాలన్నారు రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కా రానికి ఉద్యమానికి కలిసిరావాలని సిపిఎం పార్టీ పి లుపుమేరకు నవంబర్ 1 నుండి 15వ తారీఖు వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరు గుతుంది. దానిలో భాగంగా ఈరోజు కరపత్రాలు పం పిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. దేశవ్యా ప్తంగా కరోనా వైపరీత్య ఒకవైపు మరోవైపు ఉపాధి దె బ్బతినే ప్రజల ఆదాయాలు అడుగంటి అనేక కష్టాల ను ఎదుర్కొంటున్నారు. కానీ అధికారంలో ఉన్న నరేం ద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని. కార్మిక చట్టాలను రద్దు చేసి హక్కుల ను హరించి కార్మికుల హక్కులు లేని బానిసలుగా మారుతున్నది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీలను జరపకుండా పోలవరం ప్రాజెక్టు నిధుల్లో కోత పెట్టి బిజెపి ...ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నవ రత్నాల పేరుతో కొన్ని సంక్షేమ చర్యలు చేపట్టిన ప్రజలు ఉపాధి ఆదాయాన్ని పెంచేందుకు కనీస చర్య లు చేపట్టలేదు. రాజకీయ వేధింపులు వలన తొలగిం చిన టువంటి గ్యాస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అలాగే ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం క ల్పించాలని, పని భారం తగ్గించాలని,ప్రతి నెల ఐదో తారీకు జీతాలు చెల్లించాలని అన్నారు. ఈ సమ స్యలపై యాజమాన్యం స్పందించని ఎడల కార్మికు లతో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ కంపెనీ కా ర్మికులు మరియు ప్రజా సంఘాల నాయకులు చిన్న రామారావు, ఎం శ్రీనివాసరావు, వి జయరామ్, రవి కుమార్, ఎస్.కె అబ్దుల్ కలాం, అరిగెల చిన్న శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



చల్లపల్లి (ప్రజాపాలన) : చల్లపల్లి మండలం పురిటిగడ్డ నందు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ముత్యాలమ్మ అమ్మవారి గుడిని సందర్శించిన వైసిపి పార్టీ నాయకులు రానున్న రోజుల్లో జరగబోవు స్థానిక ఎలక్షన్ లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు జడ్పిటిసి ఎంపిటిసి,సర్పంచులు, మున్సిపల్ కార్పొరేటర్లు,ఘన విజయం సాధించాలని అమ్మవారిని ప్రార్థిస్తూ మంగళవారం అట్లతద్ది సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చల్లపల్లి మండలం జడ్పిటిసి అభ్యర్థిని రాజులపాటి కల్యాణి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రాజులపాటి శివప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కస్తూరి విజయ్ కుమార్, అబ్దుల్ కరీం, పాగోలు సాయికృష్ణ, రాజులపాటి నాగబాబు, దళిత మహిళలు మునిపల్లి నాగమణి, కుంపటి దుర్గ, తదితరులు నాయకులు పాల్గొని అమ్మవారికి పూజ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రమాదవశాత్తు క్రిష్ణా నదిలోకి దిగి ఇద్దరు వ్యక్తులు మృతి



చందర్లపాడు నవంబర్3 (ప్రజాపాలన) : మండలంలో పోక్కునూరు గ్రామంలో గేదలుమేపు కుంటూ కృష్ణా నదిలోకి దిగిన ఇద్దరు వ్యక్తులు గల్లంతు గల్లంతయిన వారు గ్రామానికి చెందిన గుర్రం విద్యాసాగర్(18), ఉగ్గం మురళి(14) గా గుర్తింపు నదిలో ఇసుక తవ్వ కాలు భారీగా జరగటం వల్ల సుమారు 20 అడుగుల లోతులో నది లో భారీ గొంత ఏర్పడటంతో వీరు ప శువులని నదిలో నుండి లంకలోకి పశు వులను మేప డానికి తీసుకెళ్తుండగా ఆ గోతిలో పడి పోయి ఊపి రాడక మృతి చెందినట్లు స్థానికులు తెలిపిన సమాచా రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జాలర్లు ద్వారవెలికి తీశారు.

## కోవీడ్ రక్షణ పాటించని ఆటోని సీజ్ చేయమని యంఐవికి ఆదేశించిన తహసీల్ధార్




ముక్త్యాల (ప్రజాపాలన) : జగ్గయ్యపేట తహసీల్దార్ ఆర్.రామకృష్ణ ఉదయము 10 గంటల ప్రాంతమున ముక్తేశ్వరపురం గ్రామము సందర్శించి తిరిగి వచ్చుచు ఉండగా కె అగ్రహారం గ్రామ శివార్లలు తెలంగాణ రిజిస్ట్రేషన్ తో ఉన్న ఆటో లో 16 మంది మహిళలు ఎటువంటి కోవిడ్ రక్షణ చర్యలు తీసుకొనకుండా నిర్లక్ష్యముగా ప్రయాణించుట గమనించి సదరు ఆటో ను ఆపించి అందులోని మహిళలను క్రిందికి దింపి కోవిడ్ వ్యాధి తీవ్రతను దాని వలన వారికి వారి కుటుంబాలకే గాక చుట్టుపక్కల వారికి కలిగే అనర్థాలను వారికి తెలియపరచి మాస్కులు మరియు సానిటీజర్స్ వాడవలసిన ఆవశ్యకతను వారికి విపులంగా వివరించి ఆటో ను సీజ్ చేసి ఆటో యజమానులు పై కేసు నమోదు చేయవలసినదిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సిద్ధిక్ గారిని తెలియజేసియున్నారు.

## జగ్గయ్యపేట నియోజకవర్గంలో కొరవడిన పద్మశాలీలకు ప్రభుత్వ పదవుల హోదాలు

అన్నవరం (ప్రజాపాలన) : జగ్గయ్యపేట పట్టణంలో మరియు పద్మశాలీలు వేల సంఖ్యలో ఉన్నారని వారికి ప్రభుత్వ పదవులలో ఎటువంటి హోదాలను కల్పించలేదని పెద్దలు భావిస్తున్నారు. ఇప్పటికే పద్మశాలీలు అన్నిరంగాల్లో ముందుకు వస్తున్న తరుణంలో వారిని అధికార పార్టీ నాయకులు వారి నాయకత్వాన్ని పెంచి హోదాను కల్పించాలని, ఇప్పటికే బీసీ కులాల్లో చాలామందికి రాష్ట్రంలో, జగ్గయ్యపేట నియ్జెజక వర్గంలో ప్రభుత్వ పథకాల్లో హోదా అవకాశాన్ని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మ్జెహన్ రెడ్డి గారు, నియ్జెజక వర్గంలో ప్రభుత్వ విప్,శాసనసభ్యులు శ్రీ సామినేని ఉదయభాను గారు కల్పించారని బీసీలు గా ఉన్న పద్మశాలీలకు కూడా నియ్జెజకవర్గంలో అవకాశాలు కల్పించాలని పద్మశాలీలు పెద్దలు భావిస్తున్నారు.

## కరోనా నివారణ పై విద్యార్థులకు సూచలు అందించిన జెడ్.పి, సీఈఓ.



కృష్ణాజిల్లా (ప్రజాపాలన) : జెడ్.పి.సీ.ఈ.ఓ.సూర్యప్రకాష్ సోమవారం దావాజిగూడెం ఉన్నత పాఠశాలను సందర్శించారు. కరోనా విపత్కర పరిస్థితుల నుంచి జనావళికి కొంత ఊరట కలిగిన నేపధ్యంలో తిరిగి పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. దీనితో పాఠశాల పని తీరును పరిశీలించి కరోనా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీ.ఈ.ఓ.తో పాటు గన్నవరం ఎం.డి.ఓ.శుభాషిని పాల్గొన్నారు.

## కొత్త పొంతలతో అనుమతులు లేకుండా ఇసుక తరలింపు



వేదాద్రి (ప్రజాపాలన) : జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామం సమీపంలో గల ప్రభుత్వ అనుమతులు లేని రావిరాల ఇసుక క్వారీ నుండి ఆటోలలో సిమెంట్ బస్తాలు ద్వారా ఇసుకను కొంతమంది వ్యక్తులు తరలిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఆన్లైన్ లో బుక్ చేసుకుని ఇంటి వద్దకు పంపించే పద్ధతి ఉండగా, వేదాద్రి గ్రామంలో ప్రత్యేకంగా ఆటో టాప్ లను తీసివేసి ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తూ అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పలువురు భావిస్తున్నారు. సచివాలయంలో సిబ్బంది ఉన్నప్పటికీ ఇసుక తరలింపు పై చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో దొడ్డిదారిన ఇసుక తరలింపుతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని పలువురు ప్రజలు అంటున్నారు. ఇప్పటికే పలు అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారిన జగ్గయ్యపేట ప్రాంతం ఇదొక కొత్త ఒరవడితో ఇసుకను తరలిస్తున్నట్లుగా కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనా జగ్గయ్యపేట ప్రాంతాల్లో ఇసుక అక్రమ తరలింపు పై అధికారులు పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపాలని, అదేవిధంగా టన్నుల కొద్దీ ఓవర్ లోని నివారించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## నీటి సమస్యతో మునగచర్ల గ్రామ ప్రజల ఇక్కట్లు

మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య



నందిగామ (ప్రజాపాలన) : మండలంలో మునగచర్ల గ్రామం పసుపు చైతన్యం కార్యక్రమంలో భాగంగా గ్రామమంతట నీటి సమస్యను వెంటనే పరి ష్కరించాలని గ్రామ మహిళలు, దేశం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమంలో మాజీ శాసన సభ్య రాలు తంగిరాల సౌమ్యపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమునగ చర్ల గ్రామము నందు 2 నెలల నుంచి త్రాగు నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. అధికారులు కనీసం గ్రామ ప్రజలకు నీరు అం దించకుండా చోద్యం చూడటం సరికాదు ప్రతి రోజు గ్రామము అంత మంచి నీటి ట్యాంకర్లను పెట్టి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలి అధికారులు వెంటనే గ్రా మములోకి వచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి త్రాగునీటి సమస్య జటిలం కాకుండా వెంటనే త్రాగు నీటి సమస్య పై తగిన చర్యలు తీసుకోవాలని అని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం గ్రామము నందు చిరుమామిళ్ళ జనమ్మ వెంకటేశ్వర్ల దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధానిగా అమరావతిని కొనసాగించలంటూ రాష్ట్ర అమరావతి పరిరక్షణ సమితి కమిటీ జేఏసి వారికీ 3వేల రూపాయలు విరాళం ఇ వ్వడం జరిగినది

ఈ సందర్భంగా సౌమ్య వారిని ప్రత్యే కంగా అభినందించారు ఈ రోజు రాజధాని సమస్య ఏదో 29 గ్రామ ప్రజల సమస్య కాదని మునగచర్ల గ్రామము నందు చిరుమామిళ్ళ జనమ్మ %--% వెంకటే శ్వర్ల దంపతులు అమరావతి జేఏసి వారికీ 3వేల రూ పాయలు విరాళంగా అందిచడం చూస్తే తెలుస్తుంది ప్రజా రాజదానిగా అమరావతి కొనసాగాలని గ్రామ-గ్రామాన అందరి మనోభావం,కోరిక తప్పకుండా న్యా యపోరాటములో రాష్ట్ర రాజధానిగా అమరావతి గెలుస్తుంది అని ఆమె తెలియచేసారు.

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కృషితో కల్లిపూడి వద్ద తెలుగుగంగ కాలవ 7వ బ్రాంచ్ కెనాల్ దగ్గర వంతెన నిర్మాణం



శ్రీకాళహస్తి (ప్రజాపాలన) : తొట్టంబేడు మండలం లోని కల్లిపూడి గ్రామస్తులకు స్మశాన వాటికకు వెళ్లాలంటే తెలుగు గంగా కాలవ పైన ఉన్న చిన్న కాలవ లాంటి వంతెనపై నడవాల్సిన దుస్థితి.

దాదాపు 35 సంవత్సరాల నుండి ఈ వంతెనను దాటే క్రమంలో మనుషులు ,ఎన్నో పశువులు ప్రమాదవ సత్తు నీటిలో పడి మరణించిన ఉ దంతాలు జరిగాయి. 2019 ఎన్నికల ముందు ప్రస్తుత శాసనసభ్యులు బియ్యపు మధుసుధాన్ రెడ్డి తో గ్రామస్తులు పరిస్థితిని వివరించారు.



దీనికి స్పందించిన శాసనసభ్యులు సుమారు 19 లక్షల రూపాయలతో వెడల్పైన వంతెన నిర్మాణానికి అనుమతి సాధించారు. మంగళవారం గ్రామస్థులతో కలిసి తెలుగుగంగ కాలువలపై నిర్మించ తలపెట్టిన వంతెన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలోని మృతదేహాలాన్ని కాలువ అవతల వైపుకు తీసుకు వెళ్ళే క్రమంలో తమ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కాలవలో పడి మృతి చెందారని కాలవపై వంతెన నిర్మాణానికి అనుమతి లేకపోయినా శాసనసభ్యులు పట్టుబట్టి అనుమతి సాధించారని. ఇలాంటి ఎమ్మెల్యే మాకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### దళిత, గిరిజన, మాలమహానాడు సంఘాల డిమాండ్






చిలకలూరిపేట (ప్రజాపాలన) : రాష్ట్రా హెూంమంత్రి మేకతోటి సుచరిత విశాఖపట్నం లోని గల నర్సీపట్నంలో పోలీస్ స్టేషన్ ప్రారంభించదానికి వెళ్లితే సిగ్గుచేటు అని, డిజీపీ చేతుల్లో రబ్బర్ స్టాంపు అని, దళిత మహిళా మంత్రి ని ఎస్సి, ఎస్టీలను దళిత జాతి ఆడవారిని దూషించి ఘోరం గా అవమానించిన మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పై చర్యలు తీసుకోవాలని స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయండం జరిగింది.మహిళా హెూం మంత్రి మేకతోటి సుచరిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత, గిరిజన మాల మహానాడు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

అనంతరం అర్బన్ పోలీస్ స్టేషన్ నందు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్పై రాంబాబు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దళిత చైతన్య అధ్యక్షులు నల్లపు కోటేశ్వరరావు, మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షులు యడ్ల సురేష్, ఏ.పి గిరిజన సంఘాల ఐక్య వేదిక నాయకులు శ్రీను నాయక్, మదర్ థెరిసా ఆటో యూనియన్ అధ్యక్షులు పోరుబండి రాజు, దళిత చైతన్య సభ్యులు యడ్ల వినీల్, అన్నలదాసు బుల్లి, బత్తుల విక్రమ్, కూడారి సోను,కొరబండి రాజు, మాల మహానాడు నాయకులు పంబ రాజేష్, కొమ్మతోటి యల్లమంద, మరియు మదర్ థెరిసా ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# భుకబ్జా దారులనుండి మేజర్ పంట కాల్వలను కాపాడండి : పి డి ఎం




నరసరావుపేట (ప్రజాపాలన) : నరసరావుపేట మండలం ఇస్సప్పాలెం పంచాయతీ పరిధిలో మహాలక్ష్మి భూమి వెంచర్ పేరుతో భూకబ్జాదారులు పంటపొలాలకు నీరందించే మేజర్ కాలువను ఆక్రమించారు .ఇస్సప్పాలెం పంచాయతీ వారు ఈ వెంచర్ కు ఎలాంటి అనుమతులు లేవని నిర్మాణాలు చేపట్టవద్దని బోర్డు ఏర్పాటు చేసినా లెక్క చేయకుండా యదేచ్ఛగా భూకబ్జాలకు పాల్పడుతున్నారు .ఈకబ్జాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పిడిఎమ్) నాయకులు ఆక్రమిత ప్రాంతాన్ని పరిశీలించి మేజర్ కాలువను ఆక్రమించడం వల్ల నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ, అగ్రహారం, రామిరెడ్డి పాలెం, ఇస్సప్పాలెం, ములకలూరు తదితర గ్రామాల రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నదని వెంటనే భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పిడిఎమ్). రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, ల్లానాయకులు నల్లపాటి రామారావు, జి.రామకృష్ణ, ఎస్కె.దరియావలి తదితరులు పాల్గొన్నారు.

# 52 ఎకరాలలో నిర్మించిన టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు తక్షణమే పంపిణీ చేయాలి

### సీపీఐ డిమాండ్



చిలకలూరిపేట (ప్రజాపాలన) : న సీపీఐ కార్యాలయంలో లబ్ధిదారుల స రెండు రోజుల పాటు లబ్ధిదారుల లబ్దిదారులను సమీకరించి వారికి ప్రవేశాలు చేయించే పోరట కార్యక్ర లబ్దిదారులందరూ పాల్గొని జయప్ర కార్యదర్శి కామ్రేడ్ మోహన్ పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ పౌరుల ప్రాధమిక హక్కులుగా, కనీస మౌలిక సదుపాయలుగా గుర్తించబడి అందరికి సమకూరలనే సమున్నత ఆశయం భారత కమ్యూనిస్ట్ పార్టీది అని సీపీఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సిఆర్ మోహన్ అన్నారు.

ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ నిరుపేదల కోసం అనేక పోరాటాల చేసిన ఫలితంగా చిలకలూరిపేట లో 52 ఎకరాల భూమిని ఆనాటి ప్రభుత్వం కొనుగోలు చేసిందని తర్వాత రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 4371 ఇళ్ళు బహుళ అంతస్తుల రూపంలో నిర్మించి 90శాతం పూర్తి చేసింది. దీనికి లబ్ది దారుల నుండి డిపాజిట్ల రూపంలో కొంత డబ్బు కూడా సేకరించిందని అన్నారు. సిపిఐ నాయకులు సుభాని పాల్గొన్నారు.

# కరోనా విపత్కర సమయంలో స్కూల్స్ తెరవడం సరైన నిర్ణయంకాదు



పిడుగురాళ్ల, నవంబరు 3 (ప్రజాపాలన) : ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా విజృంభిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను తెరవాలనే నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేసి తహశీల్దార్ భాస్కరరావుకు సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఖాశింసైదా, రమేష్‌లు మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో స్కూల్స్ తెరవాలని ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడటమేనన్నారు. కావున ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పెదకొలిమి కిరణ్‌కుమార్, కూనపరెడ్డి చిన్నవెంకటేశ్వర్లు, షేక్ మదీన, వెంకట కృష్ణ, శివకృష్ణ, బేతంచర్ల నాగరాజు, వర్ల అభి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి ఆలయంలో రజకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



అవనిగడ్డ (ప్రజాపాలన) : మోపిదేవి ఆలయంలో స్వామివారి పల్లకి మోసే రజకులకు ఉద్యోగ భద్రత కల్పించండి ఆంధ్ర ప్రదేశ్ చాకిరేవు రజక సంఘం మోపిదేవి మండల కేంద్రమైన మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం లో పనిచేస్తున్న రజకులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చాకిరేవు రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేవాలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమారకి వినతి పత్రాన్ని అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ చాకిరేవు రజక సంఘం అధ్యక్షులు గుళ్ళపూడి పార్ధసారథి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో నిత్య కైంకర్యల లో రజకుల పాత్ర దేవస్థానం లో పని చేయు రజకులను శాశ్వత ఉద్యోగ నియామకం చేయాలని దేవస్థానంలో ప్రతి రోజు నిత్య కళ్యాణానికి కోలలు వేయుటకు అవకాశం కల్పించాలని కోరారు. నిత్య కంకరియాలో రజకులు పూర్వం నుండి పని చేస్తున్నారని తెలిపారు. హిందూ ధర్మశాస్త్ర ప్రకారం స్వామివారి అమ్మవారి పూజారిగా బ్రాహ్మణుల తర్వాత దేవాలయంలో రజకులకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు కానీ ఆ స్థానం ఈ రోజుకు లేదని అలాగే మోపిదేవి సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం లో గత 50 సంవత్సరాలుగా వంశపారంపర్యంగా పల్లకి మోస్తూ ఉన్నామని అయినప్పటికీ ఇప్పటివరకు దేవాదాయ శాఖ పరంగా ఎటువంటి గుర్తింపు నోచుకోనలేదని ఆయన తెలిపారు. దేవస్థానంలో దీర్ఘకాలికంగా కలిగిస్తున్న ప్రజలకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాకిరేవు రజక సంఘం ప్రధాన కార్యదర్శి అవనిగడ్డ రాము, రజక మహా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండవీటి సురేష్, అవనిగడ్డ నియోజకవర్గ సాకి రేవు సంఘం అధ్యక్షులు అవనిగడ్డ రజనీకాంత్, కృష్ణాజిల్లా చాకిరేవు రజక సంఘం అధ్యక్షులు నీలాపు శ్రీనివాసరావు స్థానిక రజక సంఘం నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు, మోపిదేవి రామ్మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు మరియు వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులు పంపిణీ

నరసరావుపేట (ప్రజాపాలన) : నరసరావుపేట "హాండ్స్ ఆఫ్ కంపాషన్" స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం నరసరావుపేట పట్టణంలో నివసిస్తున్న 10 మంది పెయింటింగ్ కళాకారులకు నిత్యావసర సరుకులతోపాటు వ్యక్తిగత భద్రతకు అవసరమైన మాస్కులు వంటి వస్తువులు ఉచితముగా పంపిణీ చేయడం జరిగినది. టి. ఆనంద్ బెంజిమన్, డైరెక్టర్ మాట్లాడుతూ కరోనా (కోవిడ్-19) ప్రభావం వలన గత ఏడు నెలలుగా అనేకమంది పెయింటింగ్ కళాకారుల కుటుంబాలు ముఖ్యముగా రోజువారి పెయింటింగ్ పనులుచేసుకునే ఇటువంటి చాలామంది కష్టాలు అనుభవిస్తున్నారని గుర్తించి, వారికి సహకారం అందించడంలో భాగంగా మంగళవారం హైదరాబాదులో నివసిస్తున్న ప్రణీత్ మరియు అనీషిరాన్ గార్లు స్పందించి వారి కుమార్తె చిరంజీవి రీశాషరీల్ జన్మదినాన్ని పురస్కరించుకొని 10 మంది పెయింటింగ్ కళాకారుల కుటుంబాలకు నిత్యావసర సరుకులుతో పాటు వ్యక్తిగత భద్రత కు కావలసిన వస్తువులను సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ కళాకారులు జార్జి నాగయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.





# గవర్నమెంట్ పాఠశాలలకు శానిటేషన్ చేసే కార్యక్రమం



సత్తనపల్లి (ప్రజాపాలన) : కంప్యాషన్ సంస్థ సహకారంతో రోటరీ క్లబ్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు స్థానిక రామలింగయ్య స్కూల్ పాఠశాలకు శానిటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన మండల విద్యాశాఖాటధికారి అనంతారం శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా మండలము లోని అన్ని పాఠశాలలకు శానిటేషన్ చేయాలని నిర్ణయించటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. అధ్యక్షులు బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మాట్లాడుతూ నేను ఉపాధ్యాయ వృత్తి లో ఉండి పాఠశాలలకు సహకారం అందించడం నా భాద్యత అని చెప్పారు. మొదటగా ఈ రోజు ఎస్ ఆర్ బి ఎన్ పాఠశాల, గరల్స్ హైస్కూల్, ఎ బి ఎన్ పాఠశాలలకు శానిటేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షేక్ సుభాని, బొల్లెద్దు రాజేంద్ర ప్రసాద్, షేక్ బషీర్, అరుణ, సంధ్య, రమాదేవి, కుమారి, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మున్సిపల్ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా
ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా
చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్


ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 04, నవంబర్ 2020

# విద్యుత్ కార్మికుల పోరాట విజయాలు

ఉత్తర ప్రదేశ్ విద్యుత్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న సుమారు 15లక్షల మంది కార్మికులు అక్టోబరు 5 నుంచి సమ్మెలో ఉన్నారు. పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీని ప్రయివేటీకరించేందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రయత్నాలను విరమించుకోవాలన్నది కార్మికుల డిమాండ్. కాంట్రాక్టు కార్మికులు, శాశ్వత కార్మికులు, జూనియర్ ఇంజనీర్లు, సబ్ డివిజనల్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు మొదలు అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్తరప్రదేశ్ విద్యుత్ కార్మికుల ఐక్య సంఘటన పేరుతో ఏకమయ్యారు. పోరాటబాట పట్టారు. తూర్పు ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఐదు పాలనా మండళ్ల పరిధిలో విద్యుత్ సరఫరా చేసే కంపెనీ పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీ. విధుల బహిష్కరణ ఉద్యమం నేపథ్యంలో యోగిఆదిత్యనాథ్ ప్రభుత్వం పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీ కార్యకలాపాలు నిర్వహించటానికి ఎన్టీపీసీ, బీహెచ్ఇఎల్ వంటి వివిధ సంస్థల నుంచి కాంట్రాక్టు పద్ధతిలో ఇంజనీర్లను నియమించింది. భారీఎత్తున పోలీసు బలగాలను మొహరించింది. అవసరమైతే రంగంలో దిగటానికి సైన్యాన్ని సిద్ధం చేసి ఉంచింది. విద్యుత్ పంపిణీ ప్రధాన కేంద్రాలన్నిటా జిల్లా స్థాయి ఉన్నతాధికారులను ప్రత్యక్షంగా మొహరించింది. కార్మిక సంఘాల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ఐక్యసంఘటన లోని కార్మిక సంఘాలతో విడివిడిగా చర్చల తాయిలం చూపింది. ఈ ఐక్యసంఘటనలో ఆరెస్సెస్ అనుబంధ బిఎంఎస్ కూడా భాగస్వామిగా ఉంది. అయినా ఉద్యమం తీవ్రత రీత్యా ఏ సంఘమూ స్వతంత్రంగా చర్చలకు వెళ్లటానికి సిద్ధపడలేదు. చివరకు అక్టోబరు రెండు నుంచి ఐదు వరకు ఐక్యకార్యాచరణ సమితితో ప్రభుత్వం సుదీర్ఘ చర్చలు జరిపింది. ఆఖరి నిముషంలో ముసాయిదా ఒప్పందంపై సంతకం చేయవద్దని విద్యుత్ శాఖ మంత్రి చర్చల్లో పాల్గొంటున్న అధికారులను ఆదేశించటంతో చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో విధుల బహిష్కరణ కారణంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పంపిణీ కేంద్రాలన్నింటిలో పని స్తంభించిపోయింది. బయటి నుంచి తాత్కాలికంగా కాంట్రాక్టుకు వచ్చిన సిబ్బంది విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగించటంలో విఫలమయ్యారు. దాంతో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం మరో దఫా చర్చలు ప్రారంభించి అక్టోబరు ఆరో తేదీ సాయంత్రం మూడున్నరకు ఓ ఒప్పందం కుదుర్చుకుంది. అదే రోజు సాయంత్రం విధులు బహిష్కరణ పిలుపును కార్మికసంఘాలు ఉపసంహరించుకున్నాయి. ప్రభుత్వానికి, కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ సమితికి మధ్య కుదిరిన ఒప్పందంలో ఉన్న విషయాలు ఇలా ఉన్నాయి. 1. పూర్వాంచల్ విద్యుత్ ప్రయివేటీకరణ ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకొంటోంది. 2. తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని ఐదు డివిజన్లలో విద్యుత్ పంపిణీ చేసేందుకు పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీ తప్ప మరో మార్గాన్ని ప్రభుత్వం ఎంచుకోవటం లేదు. 3. ఇప్పుడున్న సంస్థ ద్వారానే ఉద్యోగులు, అధికారులు, సిబ్బందిని మరింతగా విశ్వాసంలోకి తీసుకుంటూ విద్యుత్ పంపిణీ సేవలు మెరుగ్గా అందించేందుకు ప్రయత్నిస్తాం. 4. ఉద్యోగులు, సిబ్బంది, ఇంజనీర్లను విశ్వాసంలోకి తీసుకోకుండా ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సేవల ప్రయివేటీకరణ ప్రయత్నాలు చేయబోము. సమ్మెలో ఉన్న కార్మికులపై పెట్టిన అన్ని కేసులు ఉపసంహరించుకుంటున్నాం. వారిపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలూ చేపట్టబోవటం లేదు. పార్లమెంట్‌లో ఆమోదానికి సిద్ధంగా ఉన్న 2020 విద్యుత్ చట్టం, కోవిడ్ నేపథ్యంలో ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ రూపంలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రయివేటీకరణ దిశగా తీసుకుంటున్న చర్యలు, దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విద్యుత్ కార్మికుల సమరశీల పోరాటాల నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి, కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ సమితికి మధ్య కుదిరిన ఈ ఒప్పందం చారిత్రాత్మకం. విద్యుత్ సంస్కరణల పేరుతో మోడీ, ఆయన కేబినెట్‌లోని విద్యుత్ మంత్రి ఆర్కె సింగ్ విద్యుత్ రంగాన్ని సంపూర్ణంగా ప్రయివేటీకరించేందుకు పావులు కదుపుతున్నారు. విద్యుత్ బిల్లు 2020 ముసాయిదా చట్టాన్ని విడుదల చేసి మే 5లోగా తమ తమ అభిప్రాయాలు తెలియచేయాలని కేంద్రం కోరింది. జూన్ 1న ఈ ముసాయిదా చట్టానికి వ్యతిరేకంగా విద్యుత్ కార్మికులు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణ గడువు జూలై చివరి వరకూ పొడిగిస్తూ ప్రభుత్వం ప్రకటించింది. విద్యుత్ ఉద్యోగుల సంఘాలు, 15 రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బిల్లు పట్ల అనేక అభ్యంతరాలు లేవనెత్తాయి. ఈ ముసాయిదా బిల్లును అలా ఉంచి ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం విద్యుత్ ప్రయివేటీకరణకు చర్యలు తీసుకోవాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ సలహా మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీని ప్రయివేటీకరించేందుకు చర్యలు చేపట్టింది. ఈ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీ కార్మికులు ఆగస్టు 28న ఉత్తరప్రదేశ్ విద్యుత్ కంపెనీ ప్రధాన కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఛైర్మన్‌కు విజ్ఞాపన సమర్పించారు. ఈ చర్చల సందర్భంగా పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీ 41శాతం నష్టాల్లో ఉందని, అందువల్ల దీన్ని మూడు ముక్కలు చేయకతప్పదని స్పష్టం చేశారు. ఈ మూడు ముక్కలను ప్రయివేటీకరించ నున్నామని కూడా స్పష్టం చేశారు. ఆగస్టు 24న విద్యుత్ కార్మికుల ఐక్య కార్యాచరణ సమితి సమ్మె నోటీసు ఇచ్చింది. సెప్టెంబరు 1-18 మధ్య కాలంలో పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ అన్ని కార్యాలయాలు, కేంద్రాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించింది. సెప్టెంబర్ 28న భగత్‌సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా టార్చ్‌లైట్ ప్రదర్శనలు జరిగాయి. ఈ నిరసన ప్రదర్శనలను చెదరగొట్టటానికి బీజేపీ ప్రభుత్వం చేయని దాష్టీకం లేదు. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్మికులు జైల్ భరో ఆందోళన చేపట్టారు. అరెస్టు చేసిన కార్మికులను ప్రభుత్వం విడుదల చేయాల్సి వచ్చింది. సెప్టెంబరు 29న మూడు గంటల పాటు విధుల బహిష్కరణకు ఐక్య కార్యాచరణ సమితి పిలుపునిచ్చింది. అక్టోబరు ఐదు నుంచి నిరవధిక విధుల బహిష్కరణకు పిలుపునిచ్చింది. అక్టోబరు 6న కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందం ప్రయివేటీకరణ ప్రయత్నాల నేపథ్యంలో రెండో ఒప్పందం. అంతకు ముందు 2017లో గోరఖ్‌పూర్, లక్నో, వారణాసి, మొరాదాబాద్, మీరట్ నగరాలతో పాటు మరో ఏడు జిల్లాల్లో సమీకృత విద్యుత్ సేవల సరఫరా పేరుతో విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరిస్తూ నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఐక్య కార్యాచరణ సమితి 2018 ఏప్రిల్ 5న రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ ఉపసంహరించుకుంటూ ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో కూడా పైన చెప్పిన మూడు, నాలుగు పాయింట్లు యధాతథంగా రికార్డు చేయబడ్డాయి. పూర్వాంచల్ విద్యుత్ పంపిణీ కంపెనీ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సి రావటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపదెబ్బ. ఆత్మ నిర్భర భారత్ నినాదం వెనక ప్రయివేటీకరణను ముందుకు తీసుకెళ్లటమే మోడీ అసలు పథకం. ఈ పోరాటం ఆత్మనిర్భర భారత్ నినాదం ముసుగు తొలగించింది. ఈ పోరాటం కేవలం ఉత్తర ప్రదేశ్ విద్యుత్ కార్మికులకు విజయం మాత్రమే కాదు. కేంద్ర ప్రభుత్వం సాగించే ప్రయివేటీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాట పథంలో ఉన్న కార్మికోద్యమానికి ఈ విజయం ఓ సానుకూల వార్త. భరోసా ఇచ్చే పరిణామం.

అన్ని స్థాయిల్లోని ఉద్యోగుల మధ్య ఐక్యత సాధించగలగటమే ఈ విజయానికి పునాదిగా ఉంది. బొగ్గు గని కార్మికులు కూడా ఈ తరహా ఐక్యతను ప్రదర్శించారు. ఈ రెండు పోరాటాల్లో వ్యక్తమయ్యే వర్గ ఐక్యత ఒకే రీతిలో ఉంది. విద్యుత్ కార్మికులు ఐకమత్యంతో యోగి మాజిక్‌ని తిప్పికొట్టారు. అదే తరహాలో మోడీ మాజిక్‌ను తిప్పికొట్టాల్సిన బాధ్యత దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఉన్న కార్మికవర్గంపై ఉంది. అక్టోబరు 2న జరిగిన జాతీయ కార్మిక సదస్సులో భాగస్వాములైన 15లక్షల మంది కార్మికులు మోడీ ప్రభుత్వానికి ఈ సవాలు విసిరారు. ఈ దిశగా నవంబరు 26న జాతీయ సమ్మెకు కార్మికవర్గం సిద్ధమవుతోంది. ఈ ఉద్యమ అనుభవాల ఆధారంగా జాతీయ విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్ల సమన్వయ సమితి కేంద్రం ప్రతిపాదించిన 2020 ముసాయిదా విద్యుత్ చట్టాన్ని రద్దు చేయటంతో పాటు ఓ స్టాండర్డ్ బిడ్డింగ్ పత్రాన్ని కూడా రూపొందించాలని డిమాండ్ చేసింది.

# మెక్సికో సెక్యూరిటీకి తొలి మహిళా మంత్రి!



డ్రగ్స్ మాఫియాను కంట్రోల్ చెయ్యాలి. కరడుగట్టిన నేరస్థులను అదుపులో పెట్టాలి. ముఠాలను ఏరిపారేయాలి. రోసా ఇంకా చార్జ్ తీసుకోలేదు. ప్రెసిడెంట్ రిలాక్స్ అయ్యారు! అంతే మరి. 'నేను నా దేశమును..' అని.. రోడ్రిగ్స్ ప్రమాణం చేశారంటే... కాపాడతాను అని భరోసా ఇచ్చినట్లే! ఏమిటి రోడ్రిగ్స్ ప్రత్యేకత? మెక్సికో సెక్యూరిటీ మినిస్టర్ 'హాట్ సీట్' ఖాళీ. ఒక్క క్షణమైనా అది ఖాళీగా ఉండేందుకు లేదు. అందులో కూర్చోడానికి తగిన వ్యక్తి కూడా ఉండాలి. ఎవరున్నారా అని చూశారు మెక్సికన్ ప్రెసిడెంట్ ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్. ఎవరూ కనిపించ లేదు. ఎవరూ చెయ్యి కూడా ఎత్తలేదు. చివరికి ఆయన దృష్టి రోసా ఐసలా రోడ్రిగ్స్ పైన ఆగింది. మెక్సికో 'సెక్యూరిటీ మినిస్టర్'కు తలకు మించిన పనులే ఉంటాయి. మిగతా మంత్రిత్వ శాఖల్లా కేవలం ప్రజా సంక్షేమ వ్యవహారాలు మాత్రమే కాదు. ఆ దేశంలో ప్రభుత్వానికి సమాంతరంగా పాలనా వ్యవహారాలను నడిపిస్తున్న డీలర్‌లను అదుపు చేయాలి. నేరాలను నియంత్రించాలి. ఎన్ని నిఘా నేత్రాలను వేసి ఉంచినా కొత్త దారుల్లో మాదక ద్రవ్యాల మాఫియా తలెత్తుతూనే ఉంటుంది. ఇప్పుడున్న సెక్యూరిటీ మినిస్టర్ ఆల్ఫాన్సో ద్యురాజో.. సొనొరా రాష్ట్ర గవర్నరుగా పోటీ చేయడం కోసం పదవి నుంచి తప్పుకున్నారు. ఇప్పుడా 'హాట్ సీట్' ఖాళీ. ఒక్క క్షణమైనా అది ఖాళీగా ఉండేందుకు లేదు. అందులో కూర్చోడానికి తగిన వ్యక్తి కూడా ఉండాలి. ఎవరున్నారా అని చూశారు మెక్సికన్ ప్రెసిడెంట్ ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్. ఎవరూ కనిపించలేదు. ఎవరూ చెయ్యి కూడా ఎత్తలేదు. చివరికి ఆయన దృష్టి రోసా ఐసలా రోడ్రిగ్స్ పైన ఆగింది. ఆమెను ఎంపిక చేసుకున్నారు ఆండ్రెస్. రోసా ఓడ రేవుల మంత్రి. మాఫియా కార్యకలాపాలకు రేవులు కూడా కీలకమైన దారులే. అందుకు మాత్రమే కాకున్నా, దేశ రక్షణ శాఖను (సెక్యూరిటీ మినిస్ట్రీ) చేపట్టడానికి అవసరమైన సామర్థ్యాలతో పెద్ద ప్రొఫైలే ఉంది రోసా ఐసలా రోడ్రిగ్స్‌కి. అధ్యక్షుడు అడగగానే మరో మాట లేకుండా 'ఎస్.. సర్' అన్నారు ఆమె. ఆమెకు ముందు ఆ పోస్టులో మహిళలు లేరు. దేశానికి తొలి మహిళా సెక్యూరిటీ మినిస్టర్ రోసానే! రోసా రోడ్రిగ్స్‌ను రేవుల మంత్రిగా మెక్సికో అధ్యక్షుడు నియమించుకోడానికి కూడా ప్రధాన కారణం డ్రగ్ ట్రాఫికింగ్‌ను, అక్రమ రవాణాను, కస్టమ్స్ శాఖలో అవినీతిని నిర్మూలించడానికే. గత జులైలోనే రోసా ఆ బాధ్యతల్లోకి వచ్చారు. వాటిని నిర్వర్తిస్తున్న క్రమంలోనే ఇటీవల కరోనా బారిన పడి, ప్రస్తుతం తేరుకుంటున్నారు.

సరిగ్గా ఈ సమయంలోనే మళ్లీ దేశానికి అత్యవసరంగా అమె సేవలు అవసరం అయ్యాయి. రోసా ఇప్పుడు నిర్వహించవలసిన శాఖ 'సెక్యూరిటీ అండ్ సిటిజెన్ ప్రొటెక్షన్. (ఎస్.ఎస్.పి.సి.). ఎప్పటిలా క్యాబినెట్‌లో నామినేటెడ్ మంత్రి హోదాలో ఉంటూనే ఆమె ఎస్.ఎస్.పి.సి. సచివాలయానికి కార్యదర్శిగా ఉంటారు. జూలై 25 వరకు ఆమె నిర్వహించింది సమాచార, రవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని 'పోర్ట్స్, మర్చంట్ మెరైన్' విభాగానికి ప్రధాన పర్యవేక్షకురాలిగా. మెక్సికోలోని శాన్ లూయిస్ పొటోసీ నగరపు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఒక అమ్మాయి ఇంత ఎత్తుకు ఎదగడం అన్నది సాధారణమైన విషయం అయితే కాదు. మొదట ఆమె జర్నలిజంలోకి వచ్చారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన 'కార్లోస్ సెప్టియన్ గార్షియా స్కూల్ ఆఫ్ జర్నలిజం' నుంచి పట్టభద్రురాలు అయ్యారు. ఆ వెంటనే టెలీవీసా రేడియోకు, ఎల్ యూనివర్సల్ అండ్ లా జోర్నాడా మీడియా హౌస్‌కు రిపోర్టర్‌గా పని చేశారు. నిజానికి అప్పట్నుంచే ఆమె తన పరిశోధన్మాతక జర్నలిజంతో డ్రగ్ మాఫియా పని పట్టడం మొదలైంది. తర్వాత మెక్సికో సిటీ రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్య సమన్వయ అధికారిగా 1997 నుంచి 2000 వరకు పౌరసేవలు అందించారు. కొనసాగింపుగా 2018 వరకు ప్రభుత్వంలోని వివిధ శాఖలలో కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. రెండేళ్ల క్రితమే రేవుల పర్యవేక్షణ విభాగానికి వచ్చారు.

# దేవుని కారుణ్యాన్ని పొందిన మోషే!!



దైవజనుడైన మోషే కారణజన్ముడు. కాని లోకపరంగా ఆలోచిస్తే ఒంటరితనానికి నిర్వచనంగా బతికాడు. తల్లి ఒడిలో వెచ్చగా గడపాల్సిన పసితనాన్ని నైలు నదిలో, ఒక జమ్ముపెట్టెలో ఒంటరిగా గడిపాడు. ఫరో కుమార్తె తీసుకెళ్లి రాజభవనంలో పెంచినా, అక్కడా తనవాళ్లెవరూ లేని ఒంటరితనమే నలభై ఏళ్ళ పాటు మోషేను వెంటాడింది. తన వాళ్ళనుకొని హెబ్రీయుల వద్దకు వెళ్తే వాళ్ళతణ్ణి ఈసడించి మరింత ఒంటరి వాణ్ణి చేశారు. ప్రాణభయంతో మిద్యాను అరణ్యానికి పారిపోయి, అక్కడ తనకు పిల్లనిచ్చిన మామతో మందలు మేపుతూ, తన జీవితానికంటూ ఒక గమ్యం, లక్ష్యం, అర్థం కనబడని పరిస్థితుల్లో మోషే మరో నలభై ఏళ్ళు గడిపాడు. అలా ఎనభై ఏళ్ళు నిండిన పండు వృద్ధుడై జీవితాంతంలో తానిక ప్రజలకు కాని, తన దేవునికి కాని చేయగలిగిందేమీ లేదనుకొని తీవ్ర నిస్పృహకు, తీరని ఒంటరి భావనకు లోనైన దశలో మోషే రాసిన 90వ కీర్తన, బైబిల్‌లోని 150 కీర్తనల్లోకెల్లా అత్యంత ప్రాచీనమైనది. ఎంతో ప్రతిభ కలిగి, దేవునిలో అత్యున్నతంగా ఎదిగి కూడా, దేవుడు తన ద్వారా ఏం చెయ్యాలనుకొంటున్నాడో తెలియని పరిస్థితుల్లో, అదిక తన జీవిత చరమాంకమనుకొని 'మా ఆయుష్కాలం డెబ్బై సంవత్సరాలు, అధికబలముంటే ఎనభై సంవత్సరాలు' అని ఆ కీర్తనలో మోషే పాడుకున్నాడు (కీర్తన 90:10). అయితే దేవుడతని ఆలోచనలు తారుమారు చేస్తూ, హోరేబు కొండమీద ఒక మండే పొద ద్వారా ప్రత్యక్షమై 'ఇది నీ జీవితానికి అంతం కాదు, ఆరంభం' అన్నట్టుగా తన దర్శనాన్నిచ్చాడు. తన ప్రజల్ని దాస్య విముక్తులను చేసి, ఐగుప్తు నుండి వాగ్దాన దేశానికి నడిపించే అత్యంత ఆశీర్వాదకరమైన పరిచర్యను మోషేకు అప్పగించాడు. ఆ నలభై ఏళ్ల పరిచర్యతో మోషే జీవితానికి సాఫల్యత, సార్థకత లభించి, తాననుకున్నట్టుగా 80 ఏళ్లకు కాక, 120 ఏళ్లకు విజయవంతంగా జీవితాన్ని ముగించుకున్నాడు. దేవునికున్న అత్యంత విశేషమైన లక్షణాల్లో ఒకటి 'ఆయన ఆశ్చర్యకరుడు' అన్నది (యెషయా 9:6). మానవాళిని, లోకాన్ని ఆశ్చర్యపర్చడంలో దేవుని మించిన వారు లేరు.

కరోనావైరస్ లోకాంతానికి సూచన అంటూ హడావుడి చేస్తున్నారు. చర్చిల్లో, విశ్వాసుల్లో నాణ్యత, పరిపక్వత, నిబద్ధత తగ్గి, మాలిన్యం, రాజకీయాలు, ప్రచారాలు, ధనమోహం, వేషధారణ, ఆడంబరాలు, అహంకారం పెచ్చరిల్లి, దేవుని స్థానాన్ని అవి ఆక్రమించిన పరిస్థితుల్లో, కరోనావైరస్ ఒక ప్రమాద ఘంటిక!! కరోనావైరస్ ఈ అవలక్షణాలన్నింటినీ అంతం చెయ్యాలి, అంతం చేస్తోంది కూడా. పది నెలలుగా చర్చిలు నడవడం లేదు, మొన్నటిదాకా దేవుని స్థానాన్ని చర్చి తీసేసుకుంటే, కరోనావైరస్ విశ్వాసుల్ని ఇపుడు మళ్ళీ దేవుని పాదాల వద్దకు తెచ్చింది. మనిషి ఆలోచనల్ని తారుమారు చేసి, ఆయన తన పద్ధతిలో తన ప్రణాళికల్ని అమలు చేసి ఆశ్చర్యపరిచే దేవుడని మరోసారి రుజువైంది.

తాను మహా అయితే 80 ఏళ్ళు బతుకుతానేమో అని మోషే అనుకుంటే, దేవుడతనికి 120 ఏళ్ళ ఆయుష్షునివ్వడమేకాక, జీవితంలోని అతని చివరి దశను అద్భుతమైన పరిచర్యతో నింపి దేవుడతణ్ణి ఆశ్చర్యపరిచాడు. తననాశ్రయించిన ఎవరి జీవితాన్నైనా అనూహ్యమైన ఆశీర్వాదాలతో నింపి, అంతాన్ని ఆరంభంగా, ఆనంద సముద్రంగా మార్చగల సమర్థుడు దేవుడు. నెల్సన్ మండేలా 27 ఏళ్ళు దుర్భరమైన ఏకాంత కారాగారావాసాన్ని గడిపినా, అతని దీక్ష, దర్శనం మసకబారలేదు. మనసుని పిండి పిప్పి చేసే ఏకాంతంలోనూ దేవుడే తనతోపాటు ఉండి జైల్లో తాను బలహీనపడకుండా కాపాడాడని తనకు అత్యంత సన్నిహితుడైన మెథడిస్ట్ బిషప్ పుంవలానాకు జైలు నుండి రాసిన ఒక లేఖలో మండేలా పేర్కొన్నాడు. అయితే తన క్రైస్తవ సాక్ష్యాన్ని బహిరంగం చేసి ప్రజల్లో రాజకీయవిభేదాలకు కారణం కావడం కన్నా, ఆ విశ్వాసాన్ని తనకు, తన దేవునికి మధ్య గల అత్యంత అపురూపమైన బంధంగా దాచుకోవడమే తనకిష్టమని కూడా ఆయన ఆ లేఖలో పేర్కొన్నాడు. సంకుచితత్వానికి మారుపేరైన డాంబిక క్రైస్తవులకు ఈ మార్మికత అర్థం కాదు. దుర్భరమైన జైలుజీవితం నేపథ్యంలో కూడా దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా ఆయన అందించినసేవల్లో అణువణువునా క్రైస్తవ క్షమ, ప్రేమా సౌరభమే గుబాళిస్తుంది. తనను ఆశ్రయించిన వారికెవరికైనా జీవనసార్థకతను, సాఫల్యాన్నివ్వడానికి దేవుడు ఏ దశలోనైనా సిద్ధమే.


# చలికాలంలో న్యుమోనియాను అడ్డుకోండిలా..

చలికాలంలో తీవ్రమయ్యే ఆరోగ్య సమస్యల్లో న్యుమోనియా ఒకటి. చలి తీవ్రత పెరిగే కొద్దీ జబ్బు తీవ్రత పెరుగుతుంది. ఈ వ్యాధి ఉన్న వాళ్లు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడతారు. కారణం ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ముదరడమే. ఈ ఇన్ఫెక్షన్ ఇతరులకు అంటుకునే ఛాన్స్ ఎక్కువ. కోవిడ్ వచ్చి తగ్గిన వారిలోనూ న్యుమోనియా ప్రమాదకరంగా మారింది. అందుకే లక్షణాలను ముందే గుర్తించాలి. లేదంటే ప్రాణాల మీదకు వస్తుందంటున్నారు డాక్టర్లు. సరైన టైంలో సరైన కేర్ తీసుకోవడం వల్ల న్యుమోనియాను కంట్రోల్ చేయొచ్చు అంటున్నారు. మన ఊపిరితిత్తులకి వచ్చే ఇన్ఫెక్షనే న్యుమోనియా. ఊపిరితిత్తుల్లో వైరస్ తిష్టవేయడం వల్ల ఇది వస్తుంది. న్యుమోనియా లక్షణాల్లో జ్వరం, పొడిదగ్గు, ఊపిరి సరిగా అందకపోవడం ముఖ్యమైనవి. అయితే వైరస్ శరీరంలో ఉండే తీవ్రతను బట్టి మరికొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఎప్పుడైతే వైరస్ శరీరంలోకి ఎంటరైందో అప్పటి నుంచి సైలెంట్?గా సెల్స్?ను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తుంది. అంటే పైకి కనిపించకుండానే ఊపిరితిత్తులు న్యుమోనియా వల్ల ఎఫెక్ట్ అవుతాయి. దీనివల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ పడిపోతాయి. ఆ తరువాత ఒక్కొక్కటిగా జలుబు, జ్వరం, పొడిదగ్గు, గొంతునొప్పి, ఛాతి నొప్పి, శ్వాస ఇబ్బందులు, కఫం పేరుకుపోవడం, కళ్లుతిరగడం వంటి లక్షణాలు బయటపడతాయి. ముక్కులో లైట్‌గా నొప్పితో న్యుమోనియా మొదలవుతుంది. అయితే దీన్ని అంతగా ఎవరూ పట్టించుకోరు. కానీ చలికాలంలో ఇలా ముక్కు లోపల నొప్పిలా అనిపిస్తే జాగ్రత్తపడాలి. ఒళ్లునొప్పులు, లేచి నిలబడితే కళ్లు తిరగడం. చిన్న చిన్న శబ్దాలకు కూడా తలనొప్పి రావడం. ప్రతీదానికి చిరాకుపడటం వంటి ఇబ్బందులుంటాయి. వీటిలో ఏ లక్షణం కనిపించినా వెంటనే కేర్ తీసుకోవాలి. న్యుమోనియాను కంట్రోల్ చేయడంలో శరీరంలోని యాంటీబాడీస్, తెల్లరక్తకణాలు కీలకం. శరీరంలోకి ప్రవేశించిన క్రిముల సంఖ్య ఎక్కువగా ఉన్నా, వాటికి తీవ్రత ఎక్కువగా ఉన్నా ఇవి రక్షణ కలిగిస్తాయి. అయితే ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవాళ్లలో వీటి దాడి ఎక్కువగా ఉంటుంది. దానివల్ల లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలతోనే ఇతరులకు ఈ జబ్బు ఈజీగా అంటుకుంటుంది. అందుకే న్యుమోనియా లక్షణాలున్నవారు మాస్క్ పెట్టుకోవడం, తరచూ చేతులు కడగడం వల్ల ఇతరులకు వ్యాపించకుండా కంట్రోల్ చేయొచ్చు. శరీరంలో ఇమ్యూనిటీ తగ్గితేనే వైరస్ తీవ్రత పెరుగుతుంది. యాంటీబాడీస్, తెల్లరక్తకణాలు శరీరంలో ఎక్కువగా ఉండాలన్నా ఇమ్యూనిటీ పెరగాలి. దానికి ప్రతిరోజు బలమైన తిండి తినాలి. ముఖ్యంగా చలికాలంలో ఇమ్యూనిటీ ఎక్కువగా ఉండాలి. సిట్రస్ ఫుడ్?ఎక్కువగా తీసుకోవడం వల్ల న్యుమోనియాకు అడ్డుకట్ట వేయొచ్చు. తరచూ గోరువెచ్చని ఉప్పు నీళ్ళతో పుక్కిలించడం వల్ల గొంతునొప్పి తగ్గుతుంది. కఫం ఉంటే క్లియర్ అవుతుంది. పెప్పర్‌మెంట్, లవంగం, దాల్చినచెక్క బెరడు, యూకలిప్టస్, థైమ్ వంటి కొన్ని రకాల నూనెలు న్యుమోనియాను తగ్గిస్తాయి. వేడి నీళ్లలో నాలుగైదు చుక్కలు నూనె వేసి ఆవిరి పడితే శ్వాసకోశ ఇబ్బందులు తగ్గుతాయి. జలుబు, గొంతునొప్పి ఉన్నవాళ్లు హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా రిలీఫ్ ఉంటుంది. టీ తాగాలని అనుకున్నప్పుడల్లా ఈ టీలు ప్రిఫర్ చేస్తే బెటర్. ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఒక స్పూన్ తేనె తీసుకోవాలి. తేనెలో ఉండే యాంటీమైక్రోబయల్, యాంటీ బాక్టీరియాలు న్యుమోనియా లక్షణాలను తగ్గించడానికి సాయపడతాయి. బలాన్నిచ్చే తిండితో పాటు విటమిన్-సి, విటమిన్-డి ఉండే పళ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకుంటే మంచిది. దీనివల్ల శరీరానికి వైరస్‌ను ఎదుర్కొనే శక్తి అందుతుంది.

## అరటిపండును, మిరియాలతో అద్దుకొని తింటే..

# ఈ సమస్యలు దగ్గరికీ కూడా రావు

ఈ మధ్యకాలం లో చాలా మంది ఉదయాన్నే నిద్ర లేచిన వెంటనే మలవిసర్జన కు వెళ్తున్నాం మాకు మలబద్దకం లేదు అని అనుకుంటున్నారు . కాని అది సరియయినది కాదు . ఆరోగ్యవంతమైన మానవుడు రోజుకి రెండు సార్లు మలవిసర్జన చేయవలెను అని ఆయుర్వేద గ్రంథాలలో స్పష్టంగా ఉంది. మలబద్దకం అనేది మానవ శరీరంలో వ్యాధులు ప్రారంభం అవుటకు మొదటి మెట్టు . మలబద్దకం ప్రారంభం అయిన వెంటనే గ్యాస్ సమస్య కూడా మొదలు అవుతుంది. కావున మలబద్ధకం అనే సమస్యని వీలైనంత తొందరగా పరిష్కరించుకోవలెను. మిరియాలను నూరి చూర్ణం చేసి అరటిపండుతో అద్దుకొని భుజిస్తే మలబద్దకం తగ్గును. చిటికెడు మిరియాల చూర్ణం చాలు . తెల్ల తెగడ ఆయుర్వేద షాపుల్లో దొరకును . దానిని పాలల్లో ఉడికించి ఎండబెట్టి చూర్ణం చేసి అణా ఎత్తు చూర్ణాన్ని అనుదినం సేవిస్తున్న యెడల మలబద్దకం పోతుంది . మాచిపత్ర ఆకుల కషాయం తాగుతున్న మలబద్దకం నివారణ అగును. సీతాఫలం వేరు నూరి ఆ రసాన్ని తీసి తాగిన సుఖవిరేచనం అగును. కాకరకాయ కూర భోజనంలో కొంచంగా తింటూ ఉంటే సుఖవిరేచనం అవుతుంది. ఎండిన ఎర్ర రేగిపళ్ళు గాని , వాటి వడియాలు గాని తింటూ ఉంటే సుఖవిరేచనం అగును. ప్రతిపూటా కొంచం చింతపండు తింటూ ఉన్నా సుఖవిరేచనం అగును. ఎక్కువ తినినచో విరేచనాలు అగును. అందుకే మలబద్దకం లేకుండా ఉండుటకు రోజూ చాలా మంది భోజనంతో చింతపండు చారు కప్పుడు తాగుతారు. బాగుగా మిగుల



పండిన అరటిపండ్లు మూడు అరటిపండ్లు తినినచో సుఖవిరేచనం అగును. పచ్చి అరటిపండు తింటే విరేచనాలు తగ్గును.

నాగజెముడు , ఆకుజెముడు , బొంతజెముడు వీటిలో ఏ రకమైన జెముడు రసం పది చుక్కలు తీసుకుంటే విరేచనాలు అవుతాయి . అయిదు చుక్కల మోతాదు సరిపోతుంది. ఇంగువ కుంకుడు గింజ అంత లోపలికి తీసుకున్నచో కడుపులో ఉన్న మలం అంతా బయటకి వెళ్లి కడుపు శుభ్రం అగును. సునాముఖి చూర్ణం ఒక చెంచా మోతాదు నిద్రకు ఉపక్రమించబోయే సమయాన ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటిలో కలిపి తీసుకున్నచో ఉదయానికి సుఖవిరేచనం అయ్యి వ్యర్థాలు బయటకి వెళ్లును. గ్యాస్ట్రబుల్‌అడ్డుకోవడమెలా..?

## కీ.శే. రామకృష్ణ మృతి పత్రికా రంగానికి తీరనిలోటు

### వై.సి.పి. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్



ఘంటశాల (ప్రజాపాలన): ఉదయం దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ కొండపల్లి రామకృష్ణ మృతి పత్రికా రంగానికి "తీరని లోటనీ వై.సి.పి. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి, పద్మవిభూషణ్ గొట్టిపాటి బ్రహ్మయ్య మనుమడు ఉదయం దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ,స్నేహ పత్రిక సంపాదకులుగా వ్యవహరించిన కీ.శే. కొండపల్లి రామకృష్ణ (76) ఆదివారం సోమవారం తెల్లవారుజామున ఆనారోగ్యంతో హైదరాబాదులోని తన నివాసంలో మృతి చెందారన్నారు.

ఆయన మాజీ మంత్రి దాసరి నారాయణరావు స్థాపించిన ఉదయం దినపత్రికకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, స్నేహ పత్రికా సంపాదకులుగా ఎన్నో సేవలందించి పత్రిక విలువలను నలుదిశలా చాటిన మహోన్నత వ్యక్తి కీ.శే.రామకృష్ణ అన్నారు.

ఆయనకు భార్యా దుర్గమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, చెరకు వ్యవసాయ అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ గొర్రెపాటి వెంకట్రావ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేమూరి విశ్వేశ్వరరావు, వై.సి.పి. గ్రామపార్టీ నాయకులు వేమూరి ప్రసాద్, గ్రామప్రముఖులు తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## నిరుపేదలకు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం ఎండమావే మరియు పడకెక్కిన ప్రసూతి వైద్యం...



సత్తనపల్లి (ప్రజాపాలన) : సత్తెనపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకుల ఆరోపణలు..... మంగళవారం సత్తెనపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ఆఫీసు అయిన తాడువాయి రాములు భవన్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ నోట్ విడుదల జరిగింది. దీని సారాంశం సత్తెనపల్లి పట్టణంలో నడిబొడ్డున ఉన్న సువిశాలమైన సమగ్ర ప్రభుత్వ వైద్యశాల గతంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు మరియు జిల్లా స్థాయిలో అనేక సందర్భాల్లో ఉత్తమ అవార్డులు పొందిన గొప్ప ఆసుపత్రి నేడు 1.కరోనా వంకగా చూపుతూ ఇతర వ్యాధులకు సరిఅయిన చికిత్స అందించటం లేదు,కొన్ని సందర్భాల్లో అసలు వాళ్ళను చూడటంలేదు. 2 ప్రసూతి విభాగం మొత్తం విమర్శలు మయంగా మారింది.గతంలో మేము మా పార్టీ తరుపున అప్పటిలో ఉన్న సమస్యలను పత్రికాముఖంగా తెలియజేసాం.

కానీ ఎలాంటి మార్పులు చెయ్యడానికి ప్రయత్నం చెయ్యలేదు. మేము మా పార్టీ అధిష్టానం పంపిన పి.పి.కిట్లు కూడా మాపార్టీ వంతుగా గతంలో అందించాము.ప్రసూతి విభాగంలో ప్రసవించటానికి వచ్చిన పేద మహిళల బాధ వర్ణనాతీతం ,చివరి వరకు తేల్చకుండా చివరిలో ఇక్కడ లాభం లేదని ,ఎంతసేపటికి వారికి ఇక్కడ వైద్యం అందించటంలేదు.డాక్టర్ గారు స్థానికంగా నివాసం ఉండటంలేదు ,దీనిపై కూడా చాలా విమర్శలు ఉన్నాయి అని బీజేపీ నాయకులు అన్నారు.స్థానిక ఎమ్మెల్యే గారు నిరుపేద రోగుల బాధలు గ్రహించి తక్షణవే ప్రక్షాళన చర్యలు చేపట్టి పేద రోగులకు న్యాయం చెయ్యాలి అని, మరిముఖ్యంగా ప్రసూతి విభాగంలో ఎన్నో విమర్శలు ఉన్నాయి అని బీజేపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ నలబోతు వెంకటేశ్వర్లు, కోటప్పకొండ దేవస్థానం అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు శ్రీ ఎల్.రవి,బీజేపీ సత్తెనపల్లి రూరల్ మండలం మాజీ అధ్యక్షులు శ్రీ కట్టా శంకరరావు, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఛందోలు వెంకట మల్లికార్జునరావు, బీజేపీ మహిళా నాయకురాలు శ్రీమతి బొడాల సీతాదేవి, బీజేపీ నాయకులు శ్రీ చలువాది హరికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు. మీ దివ్వెల శ్రీనివాసరావు, సత్తెనపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు

## నడికుడి ఇండస్ట్రియల్ ఏరియా నుండి వెలువడుతున్న కాలుష్యంపై అధికారుల తనికీలు




దాచేపల్లి (ప్రజాపాలన) : గురజాల ఎమ్మెల్యే కాసు ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం నడికుడి ఇండ్రస్ట్రియల్ ఏరియను పరిశీలించిన అధికారుల బృందం. నడికుడి ఇండ్రస్ట్రియల్ ఏరియా నుండి వెలువడుతున్న దుమ్ము, వాయు కాలుష్యం వలన అనారోగ్యం పాలవుతున్నామని ఎమ్మెల్యే కాసు కు స్థానికుల పిర్యాదు చేసిన నేపథ్యంలో గత నెలలో జరిగిన డిడి ఆర్సీ సమావేశంలో నడికుడి ఇండ్రస్ట్రియల్ ఏరియా ప్రజల సమస్యలను కాసు ప్రస్తావించారు. జిల్లా ఇంచార్జి మంత్రి రంగనాద్ రాజు ఆదేశాల మేరకు నడికుడి ఇండ్రస్ట్రియల్ ఏరియా పరిశీలనకు అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ శ్యాముల్ ఆనంద్ కుమార్ నడికుడి ఇండ్రస్ట్రియల్ ఏరియను పరిశీలించిన అనంతరం గురజాల ఆర్డీఓ పార్థసారధి మీడియా సమావేశం ఏర్పరిచారు.

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గురజాల శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశ్రమల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అధికారుల బృందం పరిశ్రమల లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాల పై క్షుణ్ణంగా పరిశీలన జరిపామని తెలిపారు.నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని ఆర్డిఓ పార్థసారధి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గర్నెపూడి లేవి, దాచేపల్లి మునిసిపల్ కమీషనర్ జాస్తి రామారావు, ఈ ఈ పిసిబి సాయినాథ్, ఏపీఐఐసీ గోపికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ఈఈ సురేష్, మెడికల్ కాలేజీ ప్రొఫసర్స్, నడికుడి నాజీవితం సర్పంచ్ బుర్రి విజయకుమార్ రెడ్డి, దళిత నాయకులు పోతుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి యన్.టి.ఆర్ భవన్‌లో ప్రెస్ మీట్




సత్తనపల్లి (ప్రజాపాలన) : వైసీపీ ప్రభుత్వం కేసులకు భయపడి ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ ని కూడా నాశనం చేస్తున్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం అట్లాంటి ప్రాజెక్ట్ వ్యయాన్ని తగ్గించడం దుర్మార్గం ప్రతి ఆంధ్రుడు ముక్త కంఠంతో ఖండించాలి. ఇప్పటికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు కాలంలో విధ్వంసం తప్ప ఇంకా ఏమి చేయలేదు అమరావతి అటకెక్కించారు ఇప్పుడు పోలవరాన్ని కూడా అటకెక్కిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ రాష్ట్ర బావిష్యతుని తుంగలో తొక్కి ప్రతి విషయం లో కేంద్రం తో రాజీ పడుతున్నారు. అతి ఎక్కువమంది ఎంపీ ల ను ఇవ్వండి మెడలు వంచి ప్రత్యేక హొదా తెస్తాం అన్నారు ఇప్పుడు కేంద్రానికి హొదా ని పాదక్రాంతం చేశారు విభజన చట్టం లో హామీల ఊసే లేదు రైల్వే జోన్ సంగతి కూడా వదిలేశారు. రాష్ట్రం కోసం ప్రజా ప్రయోజనాల కోసం ఢిల్లీ వెళ్లి నాయకులను చూసాం ప్రజా డబ్బు తో ప్రత్యేక విమానం వేసుకొని మరి వెళ్లి ఒక ఎంపీ పదవి నుండి బహిష్కరించాలని కోరటం మీకే చెల్లుతుంది ఒక్క చాన్స్ అన్నారు ఆంధ్రప్రదేశ్ కి అభివృద్ధి కి ఏ చాన్సు లేకుండా చేస్తున్నారు. మీ జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన ఎంపీ కి మీ కేసుల కోసం కేంద్ర నాయకుల బతిమలాడుకోవటం తప్ప రాష్ట్ర భవిష్యత్తు గురించి మాట్లాడేది లేదు కేవలం బాబు గారిని తిట్టడం తోనే మీ నాయకులు టైం సరిపోతుంది ఇంకా రాష్ట్రం గురించి ఏం పట్టించుకుంటారు మీరు. ఏపీ అంటే ఎ. అమరావతి అని పి అంటే పోలవరం అని మా నాయకుడు చంద్రబాబు గారు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తే మీరు వాటిని సర్వ నాశనం చేస్తున్నారు. సోమవరాన్ని పోలవరం వారంగా మార్చుకొని ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్ని పరుగు పెట్టించిన మా నాయకుడు చంద్రబాబు గారు 70 పెర్సెంట్ పూర్తి చేస్తే మీరు అధికారం లోకి వచ్చి నూమరు రెండు సంవత్సరాలు అవుతున్న 10 పెర్సెంట్ పనులు చేపించగా పోగ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ ఆగిపోయే పరిస్థితి తెచ్చారు. అయ్యా ముఖ్యమంత్రి గారు మీరు మీ అవసరాల కోసం చాలా సార్లు ప్రత్యేక విమానాలు పెట్టుకొని మరి వెళ్లారు ఇప్పుడు ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం కేంద్రం తో మాట్లాడి ప్రాజెక్ట్ వ్యయం తగ్గకుండా త్వరితిగతిన ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలా చూడాలని తెలుగుదేశం పార్టీ తరవున డిమాండ్ చేస్తున్నాం.

ఈ ప్రెస్ మీట్‌లో పట్టణ పార్ట్ అధ్యక్షుడు చౌట శ్రీనివానరావు, మరేళ్ల మల్లేశ్వరావు, పోట్ల ఆంజనేయులు, జువ్వాజి రాంమోహన్ రావు, బత్తుల చంద్రశేఖర్, నందం కబ్బయ్య, గన్నామనేని శ్రీనివాసరావు, మరేళ్ల స్వామి, అరెపల్లి వెంకట్రావు, నోముల రమణ, రామానాటి రామచంద్ర రావు, స్టార్ సుభాని, జింకా లోకేశ్వరావు, దేవతి శివ ప్రసాద్, సర్వేపల్లి వెంకట్రావు, పిలా సాంబశివరావు పాల్గొన్నారు.

# కొత్తపేట పాఠశాలలో కరోనా పరిక్షలు



వేటపాలెం (ప్రజాపాలన) : స్థానిక మండల పరిధిలోని కొత్తపేట పంచాయతీ జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి ఎన్. ఏకాంబరేశ్వరరావు ఆధ్వర్యంలో వేటపాలెం పి ఎహ్ సి డాక్టర్ ప్రభకర్ కోవిడ్ 19 కు సంబంధించిన విఆర్డిఎల్ టెస్టులు విద్యార్థులకు, ఉపాధ్యాయులు, స్కూల్ నందు గల హెల్పర్స్ కు కలిపి సుమారు 126 మందికి టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకాంబరేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో కూడా తప్పని సరిగా కోవిడ్ టెస్టులు నిర్వహించాలన్నారు. కోవిడ్ పై అవగాహన కల్పిస్తూ మాస్క్, శానిటైజ్, సామాజిక దూరం పాటించేలా చూడాలని, ప్రతి పనీ ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవడం అలవాటుగా చేయాలనీ, విద్యార్థులలో ఎవరి పై ఐనా అనుమానం ఉన్నట్లు తెలిస్తే వెంటనే తల్లిదండ్రులకు తెలిపి టెస్టుల తర్వాత 14 రోజులు హోమ్ క్వారంటైన్లో ఉండేలా చూడాలన్నారు. తల్లిదండ్రులు కూడా కోవిడ్ విషయంలో జాగ్రత్తలు వహించి పిల్లలకు తగు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ ఖురేషి, ఎహ్ ఏ ఓ వెంకటేశ్వర్లు, సి ఎహ్ ఏ ఓ గురవమ్మా, సి ఎహ్ ఎన్ మేరీ భూషణ్, సూపర్ వైజార్ సురేష్, ఏ ఎన్ ఎం సుప్రజా, మధుసూదన్ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు



పొన్నూరు (ప్రజాపాలన): 2018 డీఎస్సీ బ్యాచ్ కు చెందిన ఎస్జీటి ఉపాధ్యాయులు మంగళవారం పొన్నూరు మునిసిపాలిటీ కమిషనర్ పాయసం వెంకయేశ్వరరావును ఘనంగా సత్కరించారు. మునిసిపాలిటీ పరిధిలో ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో దుస్సాలువా వేసి సన్మానించారు. సెప్టెంబర్ నెలలో తాము ఉద్యోగాల్లో చేరామని మొదటి వేతనం పొందమన్నారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కమిషనర్‌ను కలిశామని తెలియజేసారు.

## కరోనా పట్ల ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి : కమిషనర్



పొన్నూరు (ప్రజాపాలన) : కరోనా వైరస్ బారిన పడకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎక్సెడ్ లైఫ్ వారి ఆధ్వర్యంలో మాస్కులు శానిటైజర్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరూ తప్పకుండా కోవిడ్ నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎక్స్ మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు జర్నలిస్టులు సుమారు వంద మందికి పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీపతి, సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో అట్లతద్దె ఉయ్యాల సంబరాలు



వేటపాలెం (ప్రజాపాలన) : వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయతి గద్దలగుంటలో మంగళవారం ఆంధ్రుల ఆడవారి పండుగైన అట్లతద్దె ను ఆనవాయితీగా జరుపుతున్నామని ఇజ్రాయిల్ అన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ పాత సంప్రదాయాలు మర్చిపోతున్న ఈ రోజుల్లో తరాలు మారిన తెలుగు సంప్రదాయాలు మారకుండా చేయాలనే ప్రయత్నంలో భాగంగా చేవురి నాగబాబు సహకారంతో ఈ అట్లతద్దె ఉయ్యాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సాయంత్రం సమయంలో పండుగ సందర్భంగా వచ్చిన మహిళలకు ఈ ఉయ్యాల మంచి ఉత్సహాన్ని కలిగిస్తుందని నమ్మతున్నామని, ఈ సందర్భంగా వేటపాలెం మండల ప్రజలకు, చీరాల నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ కు అట్లతద్దె పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

## టపాసులు అమ్మకానికి అనుమతులు తప్పనిసరి



పొన్నూరు (ప్రజాపాలన) : టపాసులు అమ్మకానికి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పొన్నూరు అగ్నిమాపక కార్యాలయ అధికార సాంబయ్య అన్నారు. మంగళవారం స్థానిక అగ్ని మాపక కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ. 500 సీఎఫ్ ఎం ఎస్ కు చాలాన చెల్లించాలన్నారు. తహసీల్దార్, మునిసిపాలిటి, పోలీస్ శాఖ వద్ద అనుమతులు తీసుకోవాలని చెప్పారు. షాపుల వద్ద ఇసుక బక్కెట్లు, నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే అగ్నిమాపక పరికరాలు ఉండాలన్నారు.

# హోంమంత్రి సుచరిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

**డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా॥గోదా రమేష్ కుమార్ డిమాండ్**





నరసరావుపేట (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మంత్రి శ్రీమతి మేకతోటి సుచరిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి, టీడీపీ నాయకులు అయ్యన్నపాత్రునిపై తక్షణమే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచెయ్యాలని మంగళవారం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నరసరావుపేటలోని గడియారం స్థంబం వద్ద గల డా.బి.ఆర్ .అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం నరసరావుపేటలోని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఎ.వి.బ్రహ్మంకు అయ్యన్నపాత్రునిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చెయ్యాలని ఫిర్యాదు చేశారు.అనంతరం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా॥గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గం నుండి బలమైన నాయకురాలిగా అంచెలంచెలుగా ఎదిగి డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధనకోసం అహర్నిశలు శ్రమిస్తూ హోంమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టి ఎక్కడ సమస్య ఉంటే అక్కడికెళ్ళి పరిష్కరిస్తున్న హోంమంత్రి మేకతోటి సుచరిత ను కించపరిచే విధంగా మాట్లాడటం యావత్ దళిత జాతిని కించపరిచే విధంగి మాట్లాడటమేనని తక్షణమే అయ్యన్నపాత్రునిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదుచేసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రమేష్ కుమార్ అన్నారు. వైస్సార్ సిపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సాతులూరి సుజాతాపాల్ మాట్లాడుతూ మహిళల రక్షణకోసం పవిత్రమైన దిశ చట్టం ప్రవేశపెట్టి మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రజల రక్షణకొరకు అనునిత్యం శ్రమిస్తున్న హోంమంత్రి సుచరిత పట్ల అయ్యన్నపాత్రుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని తక్షణమే అయ్యన్నపాత్రుడుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఎంఐఎం నాయకులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ హోంమంత్రిగా పనిచేయడం జీర్ణించుకోలేని అయ్యనపాత్రుని లాంటి వారికి ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూదాల కళ్యాణ్, మందపాటి చరణ్ రిషి, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్లు ప్రారంభించిన తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం (ప్రజాపాలన) : బుర్జ మండలం వైకుంటపురం గ్రామంలో మూడు లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అల్లివల్లి గూడ గ్రామంలో గిరిజనులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనులు భూమిపై ఆధారపడతారని వేరే వృత్తులపై ఆధార పడరని కావున వాళ్లకు రెండు ఎకరాల భూమిని కేటాయించి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. నాగరికతకు దూరంగా బ్రతుకుతున్న గిరిజనులను ఆదుకునే మంచి ప్రయత్నం, జిల్లాలో 22,000 గిరిజన లబ్ధిదారులకు 32 వేల ఎకరాలను ఈరోజు పట్టలు పంపిణీ చేసాం, గిరిజనులను అన్ని విధాల ఆదుకోవాలని మంచి దృక్పథంతో మంగళవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఈనాడు గిరిజనులకు పట్టాలు అందించి వ్యవసాయం చేసుకోవడానికి హక్కు కల్పించాం, మన నియోజకవర్గంలో గిరిజన గ్రామలకు సరిగా రోడ్ల లేవని దాని కోసం ఆరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు, గిరిజన గ్రామాల్లో సోలార్ సిస్టం ద్వారా త్రాగునీరు కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం, ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ , ఆర్ డి ఓ మరియు సరుబుజ్జిలి బూర్జ ఎమ్మార్వో, ఎంపీడీవో అధికారులు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ డైరెక్టర్లకు మరియు చైర్మన్లకు సన్మానం




కాకినాడ (ప్రజాపాలన) : తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని సూర్యకళా మందిర్లో బిసి కార్పొరేషన్ డైరెక్టర్లకు మరియు చైర్మన్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి గొడ్డేటి మాధవి, ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకు పరిగణించి వారి యొక్క అభ్యున్నతిని గాలికి వదిలేయడం జరిగిందని తెలిపారు. కానీ మన జగనన్న ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు. బీసీల అంటే బ్యాక్ వార్డ్ క్లాసులు కాదని బ్యాక్ బోన్ క్లాసులు అని ఎంపీ అభివర్ణించారు. బీసీల్లో ఉన్న 139 కులాలకు 56 కార్పొరేషన్ కింద తీసుకువస్తూ ఆయా కార్పొరేషన్లకు చైర్మన్లను మరియు డైరెక్టర్లను నియమించి బీసీలకు దేశంలో ఏ రాష్ట్రం కానీ లేదా ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు గాని చేయని విధంగా బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్, వేణుగోపాల్, కురసాల కన్నబాబు విశ్వరూప్ పార్లమెంట్ సభ్యులు వంగా గీతా చింతా అనురాధ గారు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు సేంద్రీయ వ్యవసాయం మేలు



వేటపాలెం (ప్రజాపాలన) : రైతుకు సేంద్రీయ వ్యవసాయంతో మేలు చేకూరుతుందని వ్యవసాయాధికారి కాశీ విశ్వనాద్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని కోత్తరెడ్డిపాలెం గ్రామ రైతు మీసాల పోలిరెడ్డి సేంద్రీయ వ్యవసాయం ద్వారా వేసిన వంగతోటను ఆయన పరిశీలించారు.

బీజామృతంతో నారు శుద్ధి చేసినట్లు, మొక్క ఎదుగుదలకు దవజీవామృతం వాడినట్లు రైతు వివరించారని, కాయతొలుచు పురుగు నివారణకు వెల్లుల్లి, పచ్చి మిర్చి ఆవు మూత్రం తో తయారు చేసిన అగ్నాస్త్రం వాడినట్లు పోలిరెడ్డి తెలిపారన్నారు. సేంద్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. అనంతరం 35-400 జులవరి పొలాలను సందర్శించి దబ్బులు, పిలకలు ఎక్కువగా వచ్చేందుకు సూచనలిచ్చారు. దీనివలన గుడ్డు దశలో ఉన్న పురుగులు చనిపోతాయని తెలిపారు.



కాయతొలుగు పురుగు, ఆకు చుట్టు పురుగు ను గమనించి నట్లు, దీని నివారణకు క్లోరిఫైరిఫాన్ 2 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ. వేపనూనె 5వి 3.లీ. ఒక లీటరు నటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఎరువుల యాజమాన్యంలో సింగిల్ సూపర్‌ఫాస్పేట్ 20 కిలోలు. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 20కిలోలు. యూరియా 5కిలోలు. ఎకరాకు వాడుకోవాలని సూచించినట్లు తెలిపారు.

జిల్లాలో రాబోవు 5 రోజులలో చిరుజల్లుల నుండి తేలికపాటి వర్షపాత సూచనలు కలవు. కావున రైతులు ఆయా ప్రాంతాల వాతావరణ పరిస్థితుల బట్టి పురుగు లేదా కలుపు మందులు పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రసాద్.వి ఏఏ సాంబశివరావు, రైతులు పాల్గొన్నారు.

## పొన్నూరు నుండి హైదరాబాద్‌కు బస్సు సర్వీసు పునరుద్ధరణ

పొన్నూరు (ప్రజాపాలన) : పొన్నూరు నుండి గతంలో మాదిరిగా ప్రతిరోజు రాత్రి 9 గంటలకు హైదరాబాదు బి హెచ్ ఇ ఎల్ వరకు బస్సు సర్వీసు నడపనున్నట్లు ఆర్టీసీ పొన్నూరు డిపో మేనేజర్ బివి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు ఆన్ లైన్ రిజర్వేషన్ అందుబాటులో ఉందన్నారు. ప్రయాణికులు కోవిడ్ నిబంధనలు పాటించి ఆర్టీసీకి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతనంగా నియామితురాలైన బిసి కార్పోరేషన్ డైరెక్టర్ పద్మావతి!



విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) రామాంజినేయులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాని అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి కార్పొరేషన్(గాండ్ల తెలుకల)డైరెక్టర్ శ్రీమతి చిత్రాడ కనక సూర్య పద్మావతి,ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి,87వ వార్డు అభ్యర్థి బొడ్డ గోవింద్,వార్డు అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ,సురి అప్పారావు,పిన్నింటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు నూతన విద్య విధానంపై అవగాహన

రాజవొమ్మంగి (ప్రజాపాలన) : మండలంలోని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ నందు మంగళవారం ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానం2020 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రంపచోడవరం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి, డిప్యూటీ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు నూతన విద్యా విధానం పై కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానంపై పరోక్ష కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉపాధ్యాయులకు 30 మార్కుల ప్రశ్నలతో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా నూతన విద్యా విధానం పై ఎంత అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడం జరిగిందని స్థానిక పాఠశాల హెచ్ దూలపల్లి శ్రీనివాస్, సి ఆర్ పి శ్రీనివాస్ లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు 37 మంది ఉపాధ్యాయులు పాల్గొని పరీక్షలు వ్రాశారు. నూతన విద్యావిధానంలో 10 ప్లస్ 2 ప్లస్ 3 బదులుగా5 ప్లస్ 3 ప్లస్ 3 ప్లస్ 4 ఉండి ఉచిత నిర్బంధ విద్య 18 సంవత్సరాలకు పెంచబడిన ట్లు పేర్కొన్నారు.నూతన విద్యా విధానం 2020 పై అవగాహన కల్పించినందుకు ప్రాజెక్ట్ అధికారి, డిప్యూటీ డైరెక్టర్లకు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, సి ఆర్ పి శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల నడ్డివిరిచే వ్యవసాయ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**నవంబర్ 5న రోడ్ల దిగ్బంధనం లో రైతన్నలంతా పాల్గొనాలి**

**రైతు సంఘం పశ్చిమ గుంటూరు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు**



సత్తెనపల్లి (ప్రజాపాలన) : రైతాంగాన్ని నడ్డివిరిచే వినాశకర వ్యవసాయ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, నవంబర్ 5న జరిగే రోడ్ల దిగ్బంధనం కార్యక్రమంలో రైతాంగ మంతా పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం పశ్చిమ గుంటూరు జిల్లా కార్యదర్శి గోపాల్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పుతుంబాక భవన్లో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబించే రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన లో రైతాంగం పెద్ద ఎత్తున కలసి రావాలని అన్నారు.

సిసిఐ సెంటర్లు తెరచి రైతుల దగ్గర ఉన్న పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఉచితంగా విత్తనాలు ఎరువులు అందజేయాలని కమిటీ తీర్మానం చేసిందని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రైతు సంఘం పశ్చిమ గుంటూరు జిల్లా అధ్యక్షులు గద్దె చలమయ్య మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పు చెప్పేందుకు కు కేంద్రం చేస్తున్న కుయుక్తులను తిప్పికొట్టాలని అన్నారు.

మన రాష్ట్రంలో వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు గుంటుపల్లి బాలకృష్ణ, లాల్అహ్మద్, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా రూపకల్పనకు తొలి అడుగు

- జిల్లా ఏర్పాటుతో తీరనున్నా డెల్టా వాసుల కల
- బాపట్లలో జె.సి. సబ్ కలెక్టర్ పర్యటన
- డిప్యూటీ స్పీకర్ కోన కష్టంకు దక్కిన ప్రతిఫలం



బాపట్ల (ప్రజాపాలన) : యుక్త వయసు అమ్మాయిలు,అబ్బాయిలు మంచి జీవిత భాగస్వామి కావాలి అని జరుపుకునే పండుగ ఆట్లతద్ది. అంతటి మంచిరోజున బాపట్ల జిల్లా ఏర్పాటుకు మొదటి అడుకు పడింది. జిల్లా కావాలనే డిమాండ్ ఎంతో కాలం నుండి డెల్టా ప్రాంతంలో వినిపిస్తూనే ఉంది. స్వర్గీయ మాజీ గవర్నర్ కోన ప్రభాకర్ రావు నల్లమడ జిల్లా ఏర్పాటు చేయాలి అని గతంలో ఎంతో పోరాడారు. ఆయన మరణం తరువాత ఆ డిమాండ్ మరుగున పడింది. అనంతరం ఆయన కుమారుడు, ప్రస్తుత రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత నల్లమడ ప్రాంతాన్ని జిల్లా చేసి బాపట్లను జిల్లా కేంద్రంగా చేయాలి అని అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో గళం ఎత్తుతూనే ఉన్నారు. ఇదే విషయాన్ని వైసీపీ పార్టీ పెద్దలకు, అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి వివరించారు కోన రఘుపతి.రాజకీయాల్లోకి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వారసుడిగా వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి అనే సంకల్పంతో నంద్యాల ఉపఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతి పార్లమెంట్ ను ఒక జిల్లా చేస్తాను అని హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ మంగళవారం బాపట్లలో పర్యటించింది. జె.సి. దినేష్ కుమార్,సబ్ కలెక్టర్ మయుర్ అశోక్ బాపట్లలో పర్యటించి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయవలసిన పలు ప్రభుత్వ కార్యాలయాలు కొరకు కావాల్సిన భవనాలు, స్థలాలు పరిశీలించారు.

మొదట రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వారికి బాపట్లలో కార్యాలయలు ఏర్పాటుకు అనువైన భవనాల గురించి ఆయన జె.సి.దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ మయుర్ అశోక్ లకు వివరించారు. బాపట్ల పరిసరాల్లో ఉన్న వనరులు, ప్రముఖ పర్యాటక ప్రదేశాలు, రహదారుల అనుసంధానం గురించి స్పష్టంగా తెలియజేసారు. అనంతరం ఇరువురు బాపట్లలోని తహశీల్దార్ కార్యాలయం, డి.ఎస్. పి. కార్యాలయం, అంబేద్కర్ మార్గ్ మొదలగు వాటిని పరిశీలించారు. ఈసందర్భంగా రెవిన్యూ,పోలీస్, మునిసిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బాపట్లలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి వాటిపై నివేదిక ఇవ్వాలని జె.సి. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. వారి వెంట డీ.ఎస్. పి.శ్రీనివాసరావు, సి.ఐ. లు అశోక్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఎస్.ఐ.కిరణ్, తహసీల్దార్ శ్రీనివాస్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లూరు హైస్కూల్లో కరోన నిర్ధారణ పరీక్షలు




గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఆరోగ్య సిబ్బంది కరోన నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34మంది ఉపాధ్యాయులకు,7మంది విద్యార్థులకు,ముగ్గురు వంటవారికి మొత్తం44మందికి కరోన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ,శాంపిల్స్ను నిర్ధారణ కోసం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.అనంతరం ఆసుపత్రిలో 7 మందికి రాపిడ్ పరీక్షలు జరుపగా ఒకరికి పాసిటివ్ వచ్చినట్లు తెలిసింది.అనంతరం వైద్యాధికారి మారుతిరావు ఆధ్యర్యంలో ఆశకార్యకర్తలకు కరోన పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మారుతి రావు మాట్లాడుతూ కరోన పై అవగాహన కల్పించాలని కోరారు.వ్యాధి నిరోధక టీకాలు ప్రతిగ్రామంలో నూరుశాతం వేయాలని చూసించారు.టి.బి. స్ఫుటం పరీక్షలు నిర్వహించాలని కోరారు.లెప్రసి పరీక్షలు సమగ్రంగా నిర్వహించాలని కోరారు.అనేక ఆరోగ్య సంబంధ విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది, సి. హెచ్. ఓ.,సూపర్ వైజర్ పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలంలోనిపెదలాత్రిప్ ఉప్పుటేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న చిన్నలాత్రిప్ గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను, మొగుల్లూరు గ్రామానికి చెందిన ఒక ట్రాక్టరును, ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీసులు వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వాహనాలు స్టేషన్లో ఉంచారు. డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడ్లూరు ఎస్. ఐ., కె.మల్లిఖార్జున ఈ సందర్భంగా తెలిపారు.

## అసలు గాజువాక మండలములో ఎమ్మార్వో సిబ్బంది ఉన్నారా? లేరా?



విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక సర్వే నెంబర్ 86 లో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని చదును చేసి రాత్రికి రాత్రే షెడ్లు నిర్మించిన పట్టించుకోని స్థితిలో ఉన్న గాజువాక ఎమ్మార్వో సిబ్బంది? ప్రభుత్వ భూమిని ఇంత దర్జాగా కబ్జా చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి, అంటున్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు గాజువాకలో భూకబ్జాలు చేస్తున్న వారందరికీ ప్రత్యేకంగా అధికారం ఏమైనా ఇచ్చారా ఎమ్మార్వో??? ఇంత ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న రాజకీయ నాయకులు.

ప్రభుత్వ అధికారులు చలనం లేకుండా ఉండడానికి కారణం ఏమిటో తెలియడం లేదు అని విస్మరిస్తున్న ప్రజలు ఈ తతంగమంతా నడిపిస్తున్నది గాజువాకలో పేరు పొందిన కొందరు మీడియా మిత్రుల హస్తం ఉందంటున్న అక్కడున్న ఉన్న గ్రామ ప్రజలు ఈ సర్వే నెంబర్ పై గతంలో ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోకుండా తప్పించుకు తిరుగుతున్న ఎమ్మార్వో సిబ్బంది, గాజువాక రెవెన్యూ శాఖ పరిధి అధికారులు.

## 'గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్‌కు ఘనసన్మానం!



విశాఖపట్నం (ప్రజాపాలన) : పాయకరావుపేట మండలం ఈదటం గ్రామములో"తోట వెంకటాచలం"పుష్కర ఎత్తిపోతుల పథకం యొక్క పూర్వపు డిజైన్ మర్చి దానిని క్రొత్తగా డిజైన్ చేసి రైతులు అందరికీ సమృద్ధిగా నీరు అందేలా చెయ్యాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ మురళి అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షలతో ఆత్మీయ సమావేశమును నిర్వహించారు,ఈ పుడమి సేవా సమావేశంలో విశాఖజిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ ఛైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు తోట నగేష్ ముఖ్య అతిధిగా పాల్గొని కర్షక సోదరులు ఎదుర్కోంటున్న అనేక సమస్యలను గూర్చి విపులంగా మాట్లాడారు,

ఈ సమావేశంలో దేవారపు సూర్య చక్రం, తెలుగుదేశం పార్టీ నాయకులు దేవారపు రమణ అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరై తమతమ అభిప్రాయాలను వెల్లడంచారు, కార్యక్రమానంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో ఆదినుంచి ముందుండి ఎట్టువంటీ జఠిల సమస్యనైన సునాయాసంగా పరిష్కరిస్తున్న తోట నగేష్ ను అఖిలపక్ష నాయకులు ఘణంగా దుశ్శాలువ, జ్ఞాపికతో సన్మానించారు.

# డిపాజిట్లు కట్టిన లబ్దిదారులారా...

## నవంబర్ 16న టిడ్కో ఇళ్ళ గృహప్రవేశాలకు సిద్ధం కండి !

### సిపిఐ నగర కార్యవర్గ సమావేశంలో దోనేపూడి శంకర్ పిలుపు !!



విజయవాడ (ప్రజాపాలన) : డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్ళను ప్రభుత్వం నవంబర్ 14వ తేదీలోగా కేటాయించకపోతే 16వ తేదీన లబ్ధిదారులతో కమ్యూనిస్టు పార్టీ టిడ్కో ఇళ్ళ గృహప్రవేశాలు చేయిస్తుందని, అందుకు లబ్ధిదారులు సన్నద్ధం కావాలని సిపిఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ విజయవాడ నగర సమితి కార్యవర్గ సమావేశం లంక దుర్గారావు అధ్యక్షతన హనుమాన్‌పేటలోని దాసరిభవన్‌లో జరిగింది. సమావేశంలో దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్రలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్ళను ఉచితంగా ఇస్తామని, కట్టిన డిపాజిట్లను వెనక్కి ఇచ్చేస్తామని, బ్యాంకులకు కట్టవలసిన సొమ్మును ప్రభుత్వమే భరిస్తుందని హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే ఆ హామీలను అటకెక్కించారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడిచిపోతున్నా ఏ ఒక్కరికి ఇళ్ళు కేటాయించక పోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో 15వేల ఇళ్ళను నిర్మించ తలపెట్టిన గత ప్రభుత్వం 11వేల ఇళ్ళ నిర్మాణానికి మాత్రమే టెండర్లను పిలిచిందని. ఆ మేరకు 11వేల మంది లబ్ధిదారులతో డిపాజిట్లు కూడా కట్టించుకుందని తెలిపారు. పక్కా ఇళ్ళు వస్తాయన్న ఆశతో పేద, మధ్య తరగతి ప్రజలు అప్పులు చేసి మరీ రూ.25వేల నుండి లక్ష వరకు డిపాజిట్లు చెల్లించారని చెప్పారు. నగర శివారు ప్రాంతాలైన జక్కంపూడి, వేమవరం, షాబాద్‌లలో టిడ్కో వారి సహకారంతో 6,576 ఇళ్ళ నిర్మాణానికి మాత్రమే శ్రీకారం చుట్టి, 90శాతం వరకు ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో ఇళ్ళ నిర్మాణాలను అర్ధాంతరంగా నిలిపివేయడంతో లబ్ధిదారులలో తమకు ఇళ్ళు వస్తాయో రావో అని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేని దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం ఇళ్ళులేని పేదలకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు ఇస్తామని ప్రకటించడంతో నగరంలో వేలాదిమంది పేద ప్రజలు ఇళ్ళ స్థలాలకై ధరఖాస్తు చేసుకోగా వేలాది మందికి ఇళ్ళ స్థలాలు మంజూరైనట్లుగా వార్డు సచివాలయాలలో జాబితాలు పెట్టినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్కరికి స్థలాలు పంపిణీ జరగకపోవడంతో దరఖాస్తుదారులలో ఆందోళన నెలకొందని చెప్పారు. పలు దఫాలుగా వాయిదాలు వేస్తూ వస్తున్న ప్రభుత్వం ఉదాశీనత విడనాడి టిడ్కో ఇళ్ళకు తుది మెరుగులు దిద్ది డిపాజిట్లు చెల్లించిన లబ్ధిదారులందరికీ ఇళ్ళు సత్వరం కేటాయించాలని, ఇళ్ళ స్థలాలు మంజూరు కాబడిన వారందరికీ త్వరితగతిన ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. డిపాజిట్లు కట్టిన వారందరికీ టిడ్కో ఇళ్ళను కేటాయించాలని కోరుతూ.. అక్టోబర్ 31వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ నిరసన వ్యక్తం చేసి మున్సిపల్ కమీషనర్‌ను కలిసి ఆయన ద్వారా సి.యం. జగన్‌మోహన్‌రెడ్డికి వినతి పత్రం పంపడం జరిగిందని, నవంబర్ 14వ తేదీలోగా ప్రభుత్వం స్పందించకపోతే 16వ తేదీన లబ్ధిదారులతో కమ్యూనిస్టు పార్టీ గృహప్రవేశాలు చేయిస్తుందని హెచ్చరించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులు 16వ తేదీన టిడ్కో ఇళ్ళ గృహప్రవేశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

విజయవాడ (ప్రజాపాలన) : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్రిశంకు స్వర్గంలో పడింది. ఈ నేపథ్యంలో నిన్న పోలవరం ప్రాజెక్టు అథారిటీతో జరిగిన అధికారుల సమావేశం వివరాలను వెల్లడించవలసిందిగా కోరుతున్నాం. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించబడిన మేరకు పోలవరం నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తి చేయాలి. ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం కారణంగా అంచనాలు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్నట్లుండి 2013-14 అంచనాల ప్రకారం రు.20,398.61 కోట్లు మాత్రమే ఇస్తామని ఖరాఖండిగా చెబుతోంది. అందులో రాష్ట్రం ఖర్చు చేసిన దాన్ని రీఎంబర్స్ చేస్తే మిగిలింది కేవలం రు.7 వేల కోట్లు అని, దీంతో సర్దుకోవాలని మెలిక పెడుతోంది. 2013 కొత్త భూసేకరణ-పునరావాస చట్టం ప్రకారం నిర్వాసితులకు రు.33 వేల కోట్లు ఆర్ & ఆర్ ప్యాకేజీ క్రింద చెల్లించాల్సి ఉండగా ఇంతవరకూ చెల్లింపులు పూర్తిస్థాయిలో జరగలేదు. 2019లో సవరించిన అంచనాల ప్రకారం రు.55,548.87 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి ఎపి ప్రభుత్వం విన్నవించగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న సాంకేతిక సలహా కమిటీ ఆమోదించి, కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపగా, రు.47,725.24 కోట్లకు అంగీకారం తెలిపారు. ఇప్పుడు మాటమారుస్తున్నారు. కేంద్రం నిధులు సమగ్రంగా కేటాయించకుండా, నిర్వాసితులకు పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించకుండా ప్రాజెక్టు పూర్తి చేయడం అసాధ్యం. కేంద్రం నిధులివ్వకపోయినా 2021 నాటికి పోలవరం పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ పి.అనిల్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యానించడం సరికాదు. ఎపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు; అమరావతి రాజధాని అంశాల్లో రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మోసం చేసింది. ఇప్పుడు పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణంపై కుంటిసాకులు చెబుతోంది. దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అడుగడుగునా అన్యాయం చేస్తున్నదని మరోసారి స్పష్టమైంది. కేంద్ర ప్రభుత్వ నమ్మకద్రోహం ఫలితంగా పోలవరం నిర్మాణం మరింత జాప్యం జరిగే అవకాశం ఉంది. తద్వారా అంచనాలు భారీగా పెరుగుతాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోలవరానికి నిధుల అంశంపై చర్చించేందుకు తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా, ఈ విషయమై కేంద్రంతో మాట్లాడేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లవలసిందిగా కోరుతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు.

## బిజేపీపై తప్పుడు ప్రచారం చేస్తోన్న వైసీపీ ప్రభుత్వం



విశాఖపట్నం (ప్రజాపాలన) : బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి కామెంట్స్ ప్రస్తుతం జరుగుతోన్న శిక్షణా తరగతులు బిజేపి రాజకీయ భవిష్యత్తును మార్చబోతున్నాయి, ఏపిలో ఉద్దేశపూర్వకంగా బిజేపీపై తప్పుడు ప్రచారం చేస్తోంది వైసిపి! ఏ రాజకీయపార్టీ వుండకూడదనే దోరణిలో వుంది వైసిపి ప్రభుత్వం పార్టీలను భయభ్రాంతులకు గురిచేసేవిధంగా వైసిపి వ్యవహరిస్తోంది, బిజేపి పై కుట్రపూరిత రాజకీయాలు చేస్తోంది. వేల కోట్ల రూపాయల పథకాలు పేర్లుమారుస్తూ సొంతపథకాలుగా మార్చుకున్నారు. అంశాల ప్రాధిపధికన బిజేపి పై దాడి చేస్తోంది, పోలవరం పై కేంద్రం మీద ఆధారపడాలా అని అన్న జగన్ ఇప్పుడు ఏడు పేజీల లేఖరాశారు, రాష్ట్ర ప్రాజెక్ట లు జాతీయ ప్రాజెక్టులు కావాలని ఎవరైనా కోరుకుంటారు.దాని కి విరుద్ధంగా రెండు పార్టీలు వ్యవహరిస్తున్నారు, కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు ఆశించే పోలవరం పై పెత్తనం చేస్తున్నారు. రెండూ పార్టీలు కుటుంబపార్టీలు.. పోలవరానికి 2,300 కోట్ల రూపాయలు కేంద్రం విడుదల చేస్తే ప్రభుత్వం స్వాగతించలేదెందుకు. పోలవరానికి వందకు వందశాతం బిజేపి సహకరిస్తుందిపోలవరం గురించి మాట్లాడే నైతికి హక్కు రెండు పార్టీలకు లేదు... 2,300 కోట్లు ఇచ్చిన విషయం సిపిఐ రామకృష్ణ కు తెలీదా, తమను ఢిల్లీ తీసుకు వెళ్లమంటూ లేఖరాశారు కేంద్రం డబ్బులిచ్చినా ఉపయోగించుకోలేని అసమర్థ ప్రభుత్వం, రివర్స్ టెండరింగ్ కాదు రివర్స్ పాలన చేస్తున్నారు జగన్. పోలవరం నిర్మాణానికి డబ్బులు అవసరమైతే అథారిటీ చెపుతుంది. పార్టీలు ఎందుకు మాట్లాడుతున్నాయి ఇంటర్ అడ్మిషన్ల విషయంలో కొత్తనిబంధనలు పెడుతున్నారు. దీంతో పక్క రాష్ట్రాలకు విద్యార్థులు వెళ్లిపోతున్నారుఏ కళాశాలలకు అనుమతులు వున్నాయో లేవో తెలీదు, ఎక్కడ జాయిన్ చేయాలో తెలీక అయోమయం నెలకొంది. మూడు ప్రాంతాల్లో మూడు విధానాలు అమలు చేస్తున్నారుకళాలలపై తప్పుంటే చర్యలు తీసుకోండి కానీ విద్యార్థులకు అన్యయం చేయొద్దు. గత ప్రభుత్వ హయాంలో 11 లక్షల ఇళ్లు మంజూరు చేశారు, జగన్ వచ్చాక ఒక్క ఇల్లు నిర్మించలేదు, అర్బన్ హౌసింగ్ ఇళ్లకు డిడి లు లబ్దిదారులు కట్టివున్నారు. అర్బన్ హౌసింగ్ లో కాంట్రాక్టర్ల కుంభకోణాలకు పాల్పడి వుంటే వాటిని ఎందుకు బైట పెట్టరు... అవినీతిపై విచారణ ఎందుకు ఆదేశించడంలేదు. డబ్బులు పంచడం తప్పా ఆదాయం పెంచే మార్గం ఒక్కటి చూపించారారెండు పార్టీలు బిజేపి పై పడి ఏడుస్తున్నారంటే ప్రజల చూపు బిజేపి పై వున్నట్లేపోలవరం నిర్వసితులకు జరిగిన అన్యాయం పై ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదు.

## నరసాపురం అంగన్వాడీ కేంద్రాన్ని సందేర్శించిన, ఎం. పి.డి.ఓ.



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలంలోని నరసాపురంగ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం గుడ్లూరు ఎం. పి. డి. ఒ. వెంకటేశ్వర్లు సందర్శించినారు.ఈ కార్యక్రమంలో వై. ఎస్. ఆర్.సంపూర్ణ పోషణలో భాగంగా గర్భిణీ స్త్రీలకి,పిల్లలుకు కిట్లు పంపిణీ చేశారు.15మంది విద్యార్థులకు యూనిఫామ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ సుభాషిణి, అంగన్వాడీ టీచర్ సుమతి,సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## "పోర్టు నిర్మాణ ప్రాంతమును' పరిశీలించిన సి. పి. ఎం. నాయకులు



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలంలోని రామాయపట్నం పోర్టు నిర్మాణ పరిధిలోని రావూరు గ్రామంలో నేడు జిల్లా సి. పి.ఎం.ఆధ్యర్యంలో పలువురు నేతలు పోర్టు నిర్మాణ పరిధిలోని పేదల భూములలో సందేర్శించి పలు డిమాండ్లను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సి. పి.ఎం.ప్రధాన కార్యదర్శి పూనాటి ఆంజనేయులు, మాట్లాడుతూ పోర్టునిర్మాణం కోసం అనవసరంగా ఎక్కువ పేదల భూములు లాక్కుని, వారికి అన్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టారు అని ఇది ఎంతమాత్రం హర్షించ దగ్గ విషయం కాదని, పోర్టునిర్మాణం కోసం ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించారు.


ఎదలభూములు లాక్కునే కార్యక్రమం మానుకోవాలని ఇది 2013 భూమి హక్కు చట్టం అమలుకు వ్యతిరేకం అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పోర్టునిర్మాణానికి 800 ఎకరాలు సరిపోతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.యం. నాయకులు, ముప్పరాజు కోటయ్య, జీ. వి.కుమార్, జాలయ్య, దామా కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మారీ రిలీఫ్ ఇచ్చాకే కాజల్ రిసెప్షన్



అందాల చందమామ కాజల్ చూడచక్కని కుర్రాడిని ప్రేమించి పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఫ్యామిలీ ఫ్రెండు కుటుంబంలోని గౌతమ్ కిచ్లుకి మనసిచ్చిన కాజల్ తన లైఫ్ లోకి ఎంతో ఆనందదాయకంగా అతడిని స్వగతించింది. అక్టోబర్ 30న ముంబై తాజ్ లో కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో సింపుల్ గా ఈ జంట వివాహం జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు ఇప్పటికే వైరల్ గా మారాయి. ఇక భర్త తో కాజల్ జతగా ఉన్న ఫోటోలు అంతర్జాలంలో హీట్ పెంచుతున్నాయి. అయితే ఈ పెళ్లికి ఇండస్ట్రీ స్నేహితులు కొలీగ్స్ ఎవరికీ ఆహ్వానం లేదు. కేవలం ఇరు కుటుంబాల నుండి .. బంధుమిత్రులు.. సన్నిహితులను మాత్రమే ఆహ్వానించారు. కోవిడ్ నియమనిబంధనల వల్ల భద్రత గురించి ఎక్కువ ఆలోచించారు. మహమ్మారి నిబంధనల కారణంగా ఇండస్ట్రీ స్నేహితులను ఆహ్వానించలేదు. అందుకే దక్షిణాది నుంచి ఆమె పెళ్లికి హాజరైన ప్రముఖులు ఎవరూ లేరు. అయితే వివాహ రిసెప్షన్ మాత్రం చాలా గ్రాండ్‌గా ప్లాన్ చేయాలనుకుంటోందట. అంతేకాదు మహమ్మారీ రిలీఫ్ ఇచ్చేవరకూ వేచి చూడాలనుకుంటున్నారట. కాజల్ అగర్వాల్ వచ్చే ఏడాది రిసెప్షన్ ప్లాన్ చేస్తున్నారు. దీనికి ఇండస్ట్రీ స్నేహితులందరినీ ఆహ్వానించనుంది. ముఖ్యంగా సౌత్ నుండి రిసెప్షన్ కోసం పేరుపేరునా ప్రతి ఒక్కరినీ ఆహ్వానించాలన్నది ప్లాన్. వీరందరికీ ప్రత్యేకంగా దిల్లీలో తయారు చేసిన అందమైన హంపర్లను పంపిస్తారట. ఈ విషయాన్ని కాజల్ వివాహ ఈవెంట్ డిజైనర్ అంబికా గుప్తా తెలిపారు. ఇది ఒక అందమైన జ్ఞాపకం. ఇలా చేస్తే తన పెళ్లికి వారిని ఎందుకు ఆహ్వానించలేదో అందరికీ అర్థమవుతుందని భావిస్తున్నారట. అలాగే కాజల్ తెలుగు అభిమానుల కోసం తెలుగు సాంప్రదాయాన్ని తన తమిళ ఫ్యాన్స్ కోసం తమిళ సాంప్రదాయాన్ని గౌరవించి పెళ్లిలో ఆచరించారు. తెలుగు స్టైల్ జీలకర బెల్లం కర్మను పాటించేలా చూసుకోవడమే గాక.. వివాహ వేడుకల సందర్భంగా దక్షిణ భారత వీవ్స్ వెదురుతో నేసిన పెటిస్ బుట్టలు కంటైనర్ల రూపంలో తమిళనాడుకు కనెక్ట్ అయ్యేలా ఆమె డిజైనర్ చూసుకున్నారు. మొత్తానికి దక్షిణాది సాంప్రదాయానికి ఉత్తరాది బ్యూటీ ఇచ్చిన ప్రాధాన్యత సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇక తెలుగు.. తమిళ ఫిలిం కొలీగ్స్ అందరికీ స్పెషల్ విందును కూడా ప్లాన్ చేస్తోంది కాస్త తాపీగా.

# స్టార్ హీరో క్రేజీ మూవీ ఊసే లేదుగా..!




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ 'తుపాకి' 'సర్కార్' 'పోలీసోడు' 'విజిల్' 'అదిరింది' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించాడు. ఎప్పటి నుంచో టాలీవుడ్ మార్కెట్ పై పాగా వేయాలని చూస్తున్న విజయ్.. "మాస్టర్" సినిమాతో ఆ కోరిక నెరవేర్చుకోవాలనుకున్నాడు. విజయ్ కథానాయకుడిగా 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా నటించిన 'మాస్టర్' చిత్రానికి లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహించారు. కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ రూపొందించిన 'ఖైదీ' సినిమా తెలుగులో కూడా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో తెలిసిందే. దీంతో 'మాస్టర్' సినిమాపై టాలీవుడ్ లో కూడా మంచి అంచనాలే ఏర్పడ్డాయి. అయితే కరోనా వచ్చి ఈ సినిమాపై.. విజయ్ ఆశలపై పెద్ద దెబ్బ వేసింది. లాక్ డౌన్ కారణంగా విడుదల వాయిదా వేసుకున్న 'మాస్టర్' చిత్రాన్ని ముందుగా దసరా కానుకగా రిలీజ్ చేస్తారనే టాక్ వచ్చింది. ఆ తర్వాత దీపావళికి విడుదల చేస్తారని అందరూ అనుకున్నారు. అయితే నవంబర్ 10 నుంచి థియేటర్లు తెరుచుకోవడానికి తమిళనాడు ప్రభుత్వం అనుమతినిచ్చినా 'మాస్టర్' మేకర్స్ మాత్రం సైలెంటుగా ఉంటున్నారని తెలుస్తోంది. దీంతో ఈ ఏడాది ఈ సినిమా రిలీజ్ ఉండకపోవచ్చని టాక్ నడుస్తోంది. అయితే లాక్ డౌన్ కి ముందు హడావిడి చేసిన చిత్ర యూనిట్ ఇప్పుడు సైలెంట్ అయిపోవడం విజయ్ ఫ్యాన్స్ ని కలవరపెడుతోంది. ఈ సినిమా నుంచి ఎలాంటి అప్డేట్ రాకపోవడంతో అటు తమిళంలో ఇటు తెలుగులో 'మాస్టర్' ని పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. కాకపోతే తమిళంలో ఓ చిన్న అప్డేట్ ఇస్తే మళ్లీ తమిళ తంభీలు అంతా విజయ్ 'మాస్టర్' మేనియాలో పడిపోతారని చెప్పవచ్చు. కానీ డబ్బింగ్ చిత్రానికి తెలుగులో బజ్ క్రియేట్ చేయడం అంత ఈజీ కాదు. అందులోనూ ఈ సినిమాను తెలుగులో డబ్ చేస్తున్న టీమ్ కూడా ఈ ప్రాజెక్ట్ ని లైట్ తీసుకున్నట్లుగా అనిపిస్తోందని ఫిలిం సర్కిల్స్ లో కామెంట్స్ వస్తున్నాయి. 'ఇళయ దళపతి' విజయ్ తన కెరీర్లో 64వ చిత్రంగా వస్తున్న 'మాస్టర్' ని వచ్చే ఏడాది పొంగల్ కానుకగా రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా ఈ చిత్రంలో మాళవికా మోహనన్ హీరోయిన్ హీరోయిన్ గా నటిస్తోంది. మ్యూజిక్ సెన్సేషనల్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఎక్స్.బి ఫిల్మ్ క్రియేటర్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమాలో మలయాళ నటుడు ఆంటోనీ – శాంతను కీలక పాత్రలు పోషించారు.

# అభిమానులకు మహేష్ హీరోయిన్ రిక్వెస్ట్







మహేష్ బాబు అతిథి హీరోయిన్ అమృత రావు ఇటీవలే బాబుకు జన్మనిచ్చిన విషయం తెల్సిందే. ఆరు సంవత్సరాల క్రితం ఆర్జే అన్ మోల్ ను వివాహం చేసుకన్న అమృతరావు ఇప్పటికి కూడా బుల్లి తెర ద్వారా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తూనే ఉంది. బాబుకు జన్మనిచ్చిన తర్వాత మొదటి సారి సోషల్ మీడియా ద్వారా ఫాలోవర్స్ తో ముచ్చటించిన అమృత రావు తన బాబు పుట్టుకతో మొత్తం ఫ్యామిలీ చాలా సంతోషంగా ఉన్నామంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ ఆనందకరమైన సమయంలో అభిమానులకు ఒక రిక్వెస్ట్ పెట్టింది. ఏడేళ్ల పాటు అన్ మోన్ తో ప్రేమలో ఉన్న తాను నాలుగేళ్ల క్రితం పెళ్లి చేసుకుని ఒక్కటయ్యాం. ఈ 11 ఏళ్ల రిలేషన్ షిప్ ఎంతో స్వీట్ గా సాగింది. మా ఈ జీవితంకు సంపూర్ణమైన అర్థంను తెచ్చి పెట్టిన బాబుకు మంచి పేరును సూచించాల్సిందిగా అమృత ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. అభిమానులు సూచించిన పేర్లలో మంచి పేరును తాను బాబుకు పెడతానంటూ పేర్కొంది. అమృత అడగడమే ఆలస్యం వందల మంది పేర్లను సూచించారు. వేలాది మంది ఆమెకు పేర్లను సూచించే అవకాశం కనిపిస్తుంది. అందులో ఏ పేరును అమృత ఎంపిక చేస్తుందో చూడాలి.

# అలియా ఆగమనం ఇంకొంత ఆలస్యం కానుందా...?




బాలీవుడ్ బ్యూటీ అలియా భట్.. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ కు జోడిగా ఐరిష్ నటి ఒలివియా మోరిస్ నటిస్తుండగా.. రామ్ చరణ్ కు జోడిగా సీత పాత్రలో అలియా నటించనుంది. కరోనా లాక్ డౌన్ లేకపోయుంటే ఈపాటికే అలియా పాత్ర షూటింగ్ కూడా కంప్లీట్ అయ్యుండేది. ఇటీవలే 'ఆర్.ఆర్.ఆర్' షూట్ తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ఆలియా నవంబర్ ఫస్ట్ వీక్ లో హైదరాబాద్ కి వచ్చి 'ఆర్.ఆర్.ఆర్' టీమ్ తో జాయిన్ అవుతుందని వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం అలియా ఆగమనానికి ఇంకొంత సమయం పట్టనుందని తెలుస్తోంది. ఇంతకముందు ప్లాన్ చేసుకున్న ప్రకారం ఈరోజు నుంచి అలియా భట్ 'ఆర్.ఆర్.ఆర్' షూటింగ్ లో పాల్గొనాల్సి ఉండగా.. రాజమౌళి మరోసారి షూటింగ్ ప్లాన్ చేంజ్ చేశారట. ముందుగా హీరోలు ఎన్టీఆర్ – రామ్ చరణ్ కాంబినేషన్ సీన్స్ కంప్లీట్ చేసి వాళ్లకు కాస్త రెస్ట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారట. ఈ నేపథ్యంలో అలియా భట్ వచ్చే నెల డిసెంబర్ మొదటి వారంలో అలియా సెట్స్ లో అడుగుపెట్టే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. దీని ప్రకారమే అమ్మడు హైదరాబాద్ లో అడుగుపెట్టనుంది. కాగా బాలీవుడ్ లో అలియా భట్ పై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో 'ఆర్.ఆర్.ఆర్' ప్రాజెక్ట్ నుంచి ఆమెను తప్పించనున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే రాజమౌళి మాత్రం 'ఆలియా ఫెంటాస్టిక్ పెర్ఫామర్ అని.. ఈ సినిమాలో క్యారక్టర్ కి తను ఫర్ఫెక్ట్ గా సూట్ అవుతుందని.. తన పర్సనల్ లైఫ్ లో జరిగింది సినిమాకి ఎఫెక్ట్ అవుతుందని అనుకోవడం లేద'ని దీనిపై క్లారిటీ ఇచ్చాడు.

# జక్కన్న అందుకే స్పందించడం లేదా..?



తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా తీసుకుపోయిన దర్శకధీరుడు రాజమౌళి సినిమా విషయంలో ఎంత పర్ఫెక్ట్ గా ఉంటాడో తెలిసిందే. ప్రతీ సన్నివేశం అద్భుతంగా తెరకెక్కించడానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు. ప్రతి షాట్ ని అలా తీర్చిదిద్దుతాడు కాబట్టే అందరూ 'జక్కన్న' అని పిలుస్తూ ఉంటారు. అపజయం ఎరుగని ఫిలిం మేకర్ గా కొనసాగుతున్న రాజమౌళి.. స్టోరీ విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటాడు. ప్రేక్షకులను మెప్పించే విధంగా తీయడమే కాకుండా.. వివాదాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అలాంటిది ఇప్పుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ మల్టీస్టారర్ 'ఆర్.ఆర్.ఆర్' సినిమాపై వివాదం చోటు చేసుకుంది. 'ఆర్.ఆర్.ఆర్' లో ఎన్టీఆర్ 'కొమురం భీమ్' గా.. 'అల్లూరి సీతారామరాజు'గా రామ్ చరణ్ నటిస్తున్నారు. ఇటీవల కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ 'కొమురం భీమ్' లుక్ ని రివీల్ చేస్తూ టీజర్ ని విడుదల చేశారు. అయితే ఇందులో తారక్ ని ఓ మతవిశ్వాసాలకు సంబంధించిన టోపీ ధరించినట్లు చూపించడంపై అభ్యంతరాలు వచ్చాయి. ఆదివాసీల నుంచి ఎంపీల వరకు అందరూ రాజమౌళికి వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు. ముస్లిం పాలకులపై పోరాడి వారి చేతిలోనే చంపబడ్డ వీరుడు కొమురం భీమ్ పాత్రను వారి వేషధారణలో చూపించడం తగదని.. భీమ్ కి టోపీ ధరించి ఉన్న సన్నివేశాలని తొలగించాలని.. ఈ సినిమాను అలానే రిలీజ్ చేస్తే బరిశెలతో కొట్టి చంపుతామని..థియేటర్స్ తగల బెడతామని హెచ్చరికలు చేశారు. అయితే ఈ వివాదంపై రాజమౌళి లేదా 'ఆర్.ఆర్.ఆర్' చిత్ర బృందం ఇంతవరకు స్పందించలేదు. రాజమౌళి మొదటి నుంచి ఇది ఇద్దరు రియల్ లైఫ్ ఫ్రీడమ్ ఫైటర్స్ క్యారెక్టర్స్ తో తీస్తున్న కల్పిత కథ అని చెప్తూ వస్తున్నాడు. ఇప్పటికే 70 శాతానికి పైగా షూటింగ్ కూడా పూర్తయింది. ఇలాంటి సమయంలో ఎన్టీఆర్ టోపీ ని తీసేయడం కుదిరేపని కాదని తెలుస్తోంది. అయితే ఇది చాలా సున్నితమైన అంశం కావడంతో రాజమౌళి ఇండస్ట్రీలోని ప్రముఖులతో పలువురు రాజకీయ నాయకులతో ఈ వివాదంపై చర్చిస్తున్నారట. ఇటువంటి సమస్యను ఎలా ఎదుర్కోవాలా అనే విషయం గురించి పూర్తిగా డిష్కసన్ చేసిన తర్వాతే ఈ ఇష్యూపై జక్కన్న స్పందించే అవకాశం ఉందని అంటున్నారు. మరి ఈ వివాదానికి ఏ విధంగా ఫుల్ స్టాప్ పెడతారో చూడాలి.

# యూట్యూబ్ లో నెం.1 గా నిలిచిన బేబీ షార్క్




యూట్యూబ్ లో కోటి రెండు కోట్ల వ్యూస్ దక్కితేనే గొప్ప విషయంగా చెప్పుకుంటారు. వంద కోట్ల వ్యూస్ సాధించిన వీడియో అంటే చాలా గొప్ప విషయం. అలాంటిది ఒక చిన్న పిల్లల రైమ్ ఏకంగా 700 కోట్ల వ్యూస్ ను దక్కించుకుంది. దక్షిణ కొరియాకు చెందిన పింక్ ఫాంగ్ యూట్యూబ్ ఛానెల్ వారి బేబీ షార్క్ పాట ప్రపంచంలోనే అత్యధిక వ్యూస్ ను దక్కించుకున్న యూట్యూబ్ వీడియోగా నిలిచింది. 2016 జూన్ లో యూట్యూబ్ లో పోస్ట్ అయిన ఈ పాటకు అప్పటి నుండి రోజుకు లక్షల్లో వ్యూస్ వస్తూనే ఉన్నాయి. మొన్నటి వరకు నెం.1 గా ఉన్న డెస్పాసిటో పాటను వెనక్కు నెట్టేసి నెం.1 స్థానంను దక్కించుకుంది. అమెరికన్ సాంగ్ క్యాంప్ ఫైర్ పాటకు రీమిక్స్ గా బేబీ షార్క్ రైమ్ ను రూపొందించారు. పిల్లలకు మాత్రమే కాకుండా పెద్ద వారిని కూడా ఆకట్టుకోవడం వల్ల ఈ పాటకు ఈ స్థాయిలో వ్యూస్ వచ్చాయి. ఎన్నో దేశాల్లో ఈ పాటను వివిధ రకాలుగా వాడుతూ ఉంటారు. అమెరికాలోని ఫ్లోరిడాలో జనాలు ఎక్కడ పడితే అక్కడ గుమ్మి గూడకుండా ఉండేందుకు ఈ పాటను ప్లే చేస్తూ ఉంటారు. ఆ పాట ప్లే అయితే జనాలు గుమ్మి కూడటం నిషేదం. ఇక ది వాషింగ్టన్ బేస్బాల్ జట్టు తమ థీమ్ మ్యూజిక్ లో దీన్ని చేర్చుకున్నారు. ఆ పాట చేర్చుకున్న సంవత్సరంలో ఆ జట్టు సిరీస్ ను సొంతం చేసుకోవడం విశేషం. ఇలా పెద్దలను కూడా ఆకట్టుకుంటూ పిల్లలకు మంచి రైమ్ గా మారడంతో పాటు సింపుల్ డాన్స్ స్టెప్పులు మరియు ఈజీగా అర్థం అయ్యే పదాలు ఉండటం వల్ల భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. యూట్యూబ్ లో మొదటి వెయ్యి కోట్ల వ్యూస్ ను దక్కించుకోబోతున్న వీడియోగా దీనిని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏడాది లేదా ఏడాదిన్నరలో 300 కోట్ల వ్యూస్ ను దక్కించుకుని వెయ్యి కోట్లకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# పుట్టిన రోజున అరుదైన గౌరవం దక్కించుకున్న షారుఖ్



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ నిన్న తన 55వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సమయంలో ఆయనకు సినీ ప్రముఖులు రాజకీయ మరియు వ్యాపార ప్రముఖులు కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే అన్నింటి కంటే ప్రత్యేకమైన విషెష్ ను షారుఖ్ నిన్న దక్కించుకున్నాడు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన బూర్జ్ ఖలీఫా షారుఖ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ లేజర్ షో కు నెలవు అయ్యింది. ప్రపంచంలోని అత్యంత ప్రభావితమైన వ్యక్తులు మరియు ముఖ్య సంఘటనలు మాత్రమే దుబాయి బూర్జ్ ఖలీఫాపై లేజర్ షో వేస్తారు. అలాంటిది షారుఖ్ ఖాన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతూ బూర్జ్ ఖలీఫాపై ప్రదర్శించడం చర్చనీయాంశం అయ్యింది. ఇది నిజంగా షారుఖ్ కు ఈ పుట్టిన రోజుకు అరుదైన బహుమానంగా చెప్పుకోవచ్చు. హీరోగా ఈమద్య కాలంలో నిరాశ పర్చుతూ వస్తున్నా కూడా షారుఖ్ కు ఉన్న అభిమానుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. రెండు దశాబ్దాలుగా బాలీవుడ్ లో టాప్ స్టార్ గా కొనసాగుతూ వస్తున్న షారుఖ్ ఖాన్ కు బూర్జ్ ఖలీఫా అరుదైన గౌరవంను కట్టబెట్టింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com